ప్రజల హక్కుల కోసం...ప్రజల గొంతుక

NHRC
National Headlines & Report Centre

అక్షర జ్యోతి

తెలుగు దిన పత్రిక



ఎడిటర్ : డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య | తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 01 | సంచిక : 94 | గురువారం, జనవరి 01 2026 , | పేజీలు - 8 | వెల: 2/-

ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్ న్యూస్

పెండింగ్ బిల్లుల కోసం 713 కోట్లు విడుదల



హైదరాబాద్,డిసెంబర్ 31: ఉద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. ప్రభుత్వ ఉద్యోగుల పెండింగ్ బిల్లుల కోసం 713 కోట్ల రూపాయలు విడుదల చేసింది. డిసెంబర్ మాసానికి సంబంధించిన బిల్లుల విడుదలకు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ఆదేశాలు ఇచ్చారు. ఈ నేపథ్యంలోనే ఆర్థిక శాఖ ద్వారా బుధవారం 713 కోట్ల రూపాయల బిల్లులు విడుదల అయ్యాయి. ఉద్యోగ సంఘాలకు ప్రతినెల 700 కోట్ల రూపాయలు

మిగతా2లో...

ప్రళయ్ పరీక్షలు సక్సెస్

రెండు క్షిపణులను ఒకేసారి పరీక్షించిన డీఆర్‌డీవో

న్యూఢిల్లీ: 31: దేశీయంగా అభివృద్ధి చేసిన 'ప్రళయ్' క్షిపణికి సంబంధించి ప్రయోగ పరీక్షలు సక్సెస్ అయ్యాయి. బుధవారం ఒడిశా తీరంలో ఒకే లాంచర్ నుంచి రెండు క్షిపణులను, వాటి సామర్థ్యాలను విజయవంతంగా పరీక్షించారు. 'ప్రళయ్' అనేది డీఆర్‌డీవో అభివృద్ధి చేసిన అత్యాధునిక, వ్యూహాత్మక బాలిస్టిక్ మిస్సైల్.

మిగతా2లో...

యూరియా సరఫరాపై నిరంతర పర్యవేక్షణ

- రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో సమృద్ధిగా నిల్వలు
- రైతులలో అనవసర ఆందోళనలు సృష్టించే ప్రయత్నాలు
- రబీకి అవసరమైన 10.40 లక్షల టన్నులు యూరియా
- ఇప్పటికే 4 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా
- లక్ష టన్నులు అదనంగా యూరియా కొనుగోలు చేసిన రైతులు
- యాప్ అమలు చేస్తున్న జిల్లాలలో ఎటువంటి ఇబ్బందులు లేవు
- యాప్ పై దుష్ప్రచారం చేస్తూ తప్పదోవ పట్టించే యత్నం
- యూరియా పంపిణీపై వ్యవసాశాఖ మంత్రి తుమ్మల వివరణ



హైదరాబాద్,డిసెంబర్ 31: రాష్ట్రంలో ఎరువుల సరఫరాపై ప్రభుత్వం నిరంతర పర్యవేక్షణ చేపడుతోందని, అన్ని జిల్లాల్లో సమృద్ధిగా నిల్వలు ఉన్నప్పటికీ రైతులలో అనవసర ఆందోళనలు సృష్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.బీ సీజన్‌కు అవసరమైన మొత్తం 10.40 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాలో ఇప్పటికే సుమారు 4 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు సరఫరా చేసినట్లు మంత్రి తెలిపారు. గత సంవత్సరం డిసెంబర్ నెల అమ్మకాలతో పోలిస్తే, ఈ డిసెంబర్‌లో రైతులు లక్ష మెట్రిక్ టన్నుల మేరకు అదనంగా యూరియా కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో గత ఏడాది రబీ సీజన్‌లో 79.54 లక్షల ఎకరాల్లో పంటలు సాగవగా, ఈ సంవత్సరం ఇప్పటివరకు 13.89 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగైనట్లు అధికారులు మంత్రికి వివరించారు. ఇందులో ప్రధాన పంటలైన వరి 3.94 లక్షల ఎకరాల్లో నాట్లు పూర్తవగా, మొక్కజొన్న 5.45 లక్షల ఎకరాల్లో సాగైనట్లు

మిగతా2లో...

గోదావరి నీటి మళ్లింపును అంగీకరించం

- ఏపీ ప్రతిపాదనలను అడ్డుకుంటాం
- కేంద్రంపై ఒత్తిడితో పాటు న్యాయ పోరాటం చేస్తాం: నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి



హైదరాబాద్,డిసెంబర్ 31: గోదావరి నీటిని ఆంధ్రప్రదేశ్ ఏ రూపంలో మళ్లించినా అంగీకరించే ప్రసక్తే లేదని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి బుధవారమొక ప్రకటనలో పేర్కొన్నారు. గోదావరి ట్రిబ్యూనల్ 80 టీఎంసీలకు అనుమతిం చిందనీ, అంతకంటే ఒక్క చుక్కనీరు ఎక్కువ తీసుకెళ్లినా ఉపేక్షించబోమని తెలిపారు. తమ ప్రభుత్వం అడ్డుకోవడం వల్లే గోదావరి-బనకచర్ల ప్రాజెక్ట్‌ను ఏపీ ఉపసంహ రించుకుందని వివరించారు. దాని స్థానంలో గోదావరి-నల్లమలసాగర్ ప్రాజెక్ట్‌ను ప్రతిపాదించిందని తెలిపారు. సెంటర్ వాటర్ కమిషన్ (సీడబ్ల్యూసీ), గోదావరి

మిగతా2లో...



నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్,డిసెంబర్ 31: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు 2026 నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రైజింగ్ విజన్ 2047 లక్ష్య సాధన దిశగా పయనిస్తున్నట్లు పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. కొత్త ఏడాది ప్రతి కుటుంబం

మిగతా2లో...

కొండాపూర్‌లో పరిశ్రమలు సిద్ధం : శ్రీధర్ బాబు



హైదరాబాద్,డిసెంబర్ 31:

మెదక్ జిల్లా కొండాపూర్ ఇండస్ట్రియల్ పార్కులో సుమారు రూ.1,000 కోట్ల పెట్టుబడితో నిర్మాణాలు పూర్తి చేసుకున్న పలు పరిశ్రమలు.. ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. బుధ వారం సచివాలయంలో తనను కలిసిన కొండాపూర్ పారిశ్రా మికవేత్తల సంఘం ప్రతినిధులతో మంత్రి భేటీ అయ్యారు.

జనవరి 6 వరకు అసెంబ్లీ

- నేడు కృష్ణా, గోదావరిపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్
- 2న ఉపాధి హామీపై సభలో లఘు చర్చ



హైదరాబాద్,డిసెంబర్ 31: అసెంబ్లీ సమావేశాలు జనవరి 6 వరకు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించి నట్టు తెలుస్తోంది. ఈ అంశంపై బిజినెస్ అడ్వైజరీ కమిటీ (బీఏసీ)లో స్పష్టత రాలేదు. బీఏసీ సమావేశం అనంతరం బిజినెస్‌కు సంబంధించి స్పష్టమైన ప్రకటన చేస్తారు. అందుకు భిన్నంగా ఈసారి ఎలాంటి అధికార ప్రకటన చేయలేదు. దాంతో ఎన్ని రోజులు నిర్వహిస్తారనే అంశంపై సర్కార్ తీసుకునే నిర్ణయమే ఫైనల్ కానుంది. అధికారులు చెబుతున్న సమాచారం ప్రకారం జనవరి 6 లేదా 7 వరకు సమావేశాలు నడపనున్నట్టు తెలుస్తోంది. జనవరి 2న ఉపాధి హామీపై సభలో లఘు చర్చ జరగనుంది. మహాత్మాగాంధీ ఉపాధి హామీ స్థానంలో కొత్తగా తీసుకొచ్చిన వీబీ జీ రామ్ జీ స్కీం వల్ల తెలంగాణ ఏటా రూ.1,200 కోట్లు నష్టపోను ంది. అలాగే కార్మికుల పనిదినాలు, వేతనాలు, ఇతర అంశాలపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంది. వీబీ జీ రామ్ జీ స్కీంను రద్దు చేసి పాత చట్టానే కొనసాగించాలని

మిగతా2లో...

ఆలయాల్లో అపచారాలు జరిగితే ఉపేక్షించం

- వరుస ఘటనలపై మంత్రి ఆనం హెచ్చరిక



నెల్లూరు, 31: ఆలయాల్లో తప్పులు,అపచారాలు జరిగితే ఉపేక్షించబోమని, ఎంతటివారైనా కఠిన చర్యలు తీసుకుంటామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డి హెచ్చరించారు. ద్రాక్షారామం, సింహాచలం, నంద్యాల ఘటనలపై ఆత్మకూరులో ఆయన మీడియాతో మాట్లాడారు. ఘటనలపై వెంటనే స్పందించి తగిన చర్యలు చేపట్టామని, పూర్తి స్థాయిలో విచారించి చర్యలు

మిగతా2లో...

జాత్యహంకారం సమాజానికి పట్టిన అంటువ్యాధి

- ఎంజెల్ చక్మ కిరాతక హత్యపై కెటిఆర్ ఆవేదన



హైదరాబాద్,డిసెంబర్ 31 : ఉత్తరాఖం డ్‌లోని డెహ్రాడూన్‌లో త్రిపురకు చెందిన ఎంబీఏ విద్యార్థి ఎంజెల్ చక్మ కిరాతక హత్యపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటన దేశంలో పెరుగుతున్న విద్వేషానికి, జాత్య హంకారానికి పరాకాష్ట అని ఆయన

మిగతా2లో...

కాంగ్రెస్ ముక్త భారత్ కోసం కృషి

మా తదుపరి లక్ష్యం తెలంగాణయే: బండి



ప్రజల హక్కుల కోసం..ప్రజల గొంతుక
NHRC National Headlines & Report Centre
అక్షర జ్యోతి తెలుగు దిన పత్రిక

గోదావరి నీటి మళ్లింపును అంగీకరించం

(మొదటి పేజీ తరువాయి)

వాటర్ డిస్ట్రిబ్యూట్ ట్రిబ్యూనల్ (జీడబ్ల్యూడీటీ), పునర్విభజన చట్టానికి వ్యతిరేకంగా ఏపీ తీసుకున్న నిర్ణయాన్ని అడ్డుకుంటామని స్పష్టం చేశారు. ఒక వైపు కేంద్రంపై ఒత్తిడి తెస్తూనే న్యాయ పోరాటం చేస్తామని పేర్కొన్నారు.ఈ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాశయాల్లో 200 టీఎంసీల నీటిని మళ్లించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. నికర జలాలు కాకుండా అదనపు జలాలపై ఆధారపడి ప్రాజెక్ట్ చేపట్టడం సరికాదన్నారు.వరద రాని సీజన్‌లో నికర జలాలను మళ్లిస్తారనీ, ఫలితంగా తెలంగాణకు తీవ్ర అన్యాయం జరగుతుందని తెలిపారు. అదనపు వాటా తరలింపును ఎట్టి పరిస్థితుల్లోనూ ఆమోదించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఏపీ తీసుకుంటున్న ప్రణాళికలు వెలుగులోకి రాగానే తక్షణమే స్పందించి జనవరి 22న కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖకు, జూన్ 13, 16 తేదీల్లో జలశక్తితో పాటు పర్యావరణ, అటవీ శాఖలకు లేఖలు రాశామని గుర్తు చేశారు. అంతర్‌రాష్ట్ర వివాదాలు పరిష్కారం కాలేదనీ, గోదావరి నది యాజమాన్య బోర్డు నిబంధనలకు విరుద్ధమనీ, వరద నీటి లభ్యతపై సీడబ్ల్యూసీ అనుమతి అవసరమని పేర్కొన్నారు. అయినా ఆంధ్రప్రదేశ్ గతేడాది నవంబర్ 21న డీపీఆర్ టెండర్లను పిలవడంతో, తెలంగాణ ప్రభుత్వం డిసెంబర్ 16, 2025న సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ నెం.1258/2025 దాఖలు చేసిందని తెలిపారు. గోదావరిలో తెలంగాణకు కేటాయించిన 968 టీఎంసీల నీటి హక్కులను కాపాడుకోవడమే మా ముందున్న కర్తవ్యమని పేర్కొన్నారు. తాము నిర్లక్ష్యం చేస్తున్నామని ప్రతిపక్షాలు చెప్పడం అసత్యమని తెలిపారు. తెలంగాణా నీటి వాటాల పరిరక్షణకు కాంగ్రెస్ కట్టుబడి ఉందని మంత్రి తేల్చి చెప్పారు.

జాత్యహంకారం సమాజానికి పట్టిన అంటువ్యాధి

(మొదటి పేజీ తరువాయి)

సోషల్ మీడియా వేదికగా ధ్వజమెత్తారు. జాత్యహంకారం అనేది నాగరిక సమాజానికి పట్టిన అంటువ్యాధి అంటూ కేటీఆర్ స్పష్టం చేశారు. త్రిపురకు చెందిన ఎంజెల్ చక్మ మరియు అతని సోదరుడు మైఖేల్ డెహ్రాడూన్‌లో ఉన్న సమయంలో, కొందరు దుండగులు వారి రూపంపై జాత్యహంకార వ్యాఖ్యలు చేస్తూ అవమానించారు. దీనిపై ప్రతిఘటించినందుకు గాను వారిపై కత్తులు, రాడ్లతో కిరాతకంగా దాడి చేశారు. 'మేము భారతీయులమే.. మా జాతీయతను నిరూపించుకోవడానికి ఇంకేం సర్టిఫికేట్లు చూపాలి?' అని ఎంజెల్ ప్రశ్నించడం ఆ అమానుష దాడికి ముందు అతను చేసిన ఆఖరి నిరసన. ఈ దాడి అనంతరం ఎంజెల్ తీవ్ర గాయాలతో దాదాపు 16 రోజుల పాటు మృత్యువుతో పోరాడి చివరకు ఆసుపత్రిలో కన్నుమూశాడు. అయితే ఈ ఘటనపై సోషల్ మీడియా వేదికగా స్పందించిన కేటీఆర్ కేంద్ర ప్రభుత్వానికి గట్టి హెచ్చరికలు జారీ చేశారు. వైవిధ్యంలో ఏకత్వం కలిగిన భారతదేశం ఇలాంటి ఎంపిక చేసిన విద్వేషాలను భరించలేదని, ఇటువంటి విష సంస్కృతి దేశ మనుగడకే ప్రమాదమని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. జాత్యహంకారం ఏ రూపంలో ఉన్నా దానిపై కఠిన విధానాలు పాటించాలని, బాధితుడికి న్యాయం జరగడం విషయంలో ఎటువంటి రాజీ ఉండకూడదని ఆయన డిమాండ్ చేశారు. కేవలం ఖండనలతో సరిపెట్టకుండా, జాత్యహంకార వ్యాఖ్యలు మరియు హింసకు పాల్పడే వారిని కఠినంగా శిక్షించేలా ప్రభుత్వం స్పష్టమైన, కఠినమైన చట్టాలను తీసుకురావాలని కేటీఆర్ కోరారు. ఇలాంటి ఘటనలు విడిగా జరిగేవి కావని, సమాజంలో ద్వేషం సాధారణీకరించ బడుతుందనడానికి ఇది ఒక హెచ్చరిక అని కేటీఆర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఒక బీఎస్ఎఫ్ జవాను కుమారుడైన ఎంజెల్ చక్మ ఇలా జాత్యహంకారానికి బలికావడంపై దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తమవుతున్నాయి. కేటీఆర్‌తో పాటు పలువురు జాతీయ నేతలు ఈ ఘటనను ఖండించారు. ఈ కేసులో ఇప్పటికే ఐదుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేయగా, ప్రధాన నిందితుడి కోసం గాలింపు కొనసాగుతోంది.

కోర్టుకు ఐబొమ్మ రవి కస్టడీ రిపోర్టు

●డాలర్ల రూపంలో మూవీ ప్రింట్లకు చెల్లింపులు



హైదరాబాద్,డిసెంబర్ 31: ఐబొమ్మ రవి కస్టడీ రిపోర్టును పోలీసులు బుధవారం కోర్టుకు సమర్పించారు. అందులో కీలక అంశాలు వెలుగులోకి వచ్చాయి. రెండు రకాలుగా సినిమా ప్రింట్‌ను రవి కొనుగోలు చేశారు. నార్మల్ ప్రింట్‌కు 100 డాలర్లు, హెచ్‌డీ ప్రింట్‌కు 200 డాలర్లు చెల్లించాడు. అతడికి సంబంధించిన ఏడు ఖాతాలను పోలీసులు గుర్తించారు. వాటిలో రూ.13.40 కోట్ల నగదు ఉన్నట్లు పోలీసులు కనుగొన్నారు. బెట్టింగ్ యాడ్‌ల ద్వారా రూ.1.78 కోట్లు కూడబెట్టినట్లు గుర్తించారు. ఇక ఐబొమ్మ రవి సోదరి చంద్రికకు రూ. 90 లక్షల నగదు పంపినట్లు పోలీసులు అతడి ద్వారా తెలుసుకున్నారు. అయితే ఈ నగదు లావాదేవీలన్నీ ఐబొమ్మ రవి డాలర్ల రూపంలోనే చేసినట్లు గుర్తించారు. ఇక రాకేష్ అనే వ్యక్తి ద్వారా ట్రైడ్ మార్క్ లైసెన్స్, బెట్టింగ్, పైరసీ ద్వారా వచ్చిన నగదుతో రవి జల్సాలు చేసినట్లు పోలీసులు కనుగొన్నారు. హైదరాబాద్ కూకట్‌పల్లిలోనే రవి ఆఫీస్ నడిపినట్లు కస్టడీ రిపోర్టులో పోలీసులు స్పష్టం చేశారు. దాదాపు 12 రోజుల కస్టడీ అనంతరం మంగళవారం అతడిని జైలుకు పోలీసులు తరలించారు. ఈ కస్టడీలో ఐ బొమ్మ రవి కీలక అంశాలు వెల్లడించారు. వాటిని తమ కస్టడీ రిపోర్టులో పొందుపరిచిన అంశాలను కోర్టుకు పోలీసులు అందజేశారు. ఈ మొత్తంలో దాదాపు రూ. 10 కోట్లు విలాసవంతంగా గడపడానికి ఖర్చు చేశాడు. స్టార్ హోటళ్లలోనే బస చేయడం ద్వారా లగ్జరీ లైఫ్ ఎంజాయి చేసినట్లు పోలీసుల విచారణలో వెల్లడించారు. ప్రస్తుతం రవి అకౌంట్‌లో రూ. 3 కోట్ల నగదును పోలీసులు ఫ్రీజ్ చేసిన సంగతి తెలిసిందే.

నగరంలో మొదలైన తనిఖీలు

●డ్రంకెన్ డ్రైవ్‌పై కఠిన చర్యలు తప్పవన్న సిపి



హైదరాబాద్,డిసెంబర్ 31: నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో నగరంలో భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. ఫ్లై ఓవర్లు మూసేసారు. ఎక్కడిక్కడ తనిఖీలు మొదలు పెట్టారు. సాయంత్రం నుంచే పోలీసులు వాహనాలను చెక్ చేయడం ప్రారంభించారు. ఈ క్రమంలో నగర వాసులకు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ కఠిన హెచ్చరికలు జారీ చేశారు. మద్యం సేవించి వాహనాలు నడిపేవారి పట్ల ఏమాత్రం ఉపేక్షించే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. శాంతిభద్రతల పరిరక్షణ మరియు రోడ్డు ప్రమాదాల నివారణెళి ధ్యేయంగా పోలీసులు ప్రత్యేక కార్యాచరణను సిద్ధం చేశారు.ఈ సందర్భంగా పలు కీలక ప్రకటనలు చేశాడు. రాత్రి నగరం అంతటా 120కి పైగా కీలక పాయింట్లలో ప్రత్యేక డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించబోతున్నట్లు తెలిపాడు. ఈ తనిఖీలు కేవలం ఈ రోజుకే పరిమితం కాకుండా జనవరి మొదటి వారం అంతా కొనసాగుతుందని అధికారులు వెల్లడించారు. తనిఖీల్లో మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడితే భారీ జరిమానా విధించడంతో పాటు, వాహనాన్ని సీజ్ చేస్తామని, అలాగే కోర్టు ద్వారా జైలు శిక్ష మరియు డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేసే ప్రక్రియను చేపడతామని హెచ్చరించారు. కేవలం డ్రంక్ అండ్ డ్రైవ్ మాత్రమే కాకుండా అతివేగంగా వాహనాలు నడపడం, ట్రిపుల్ రైడింగ్ చేయడం, బహిరంగ ప్రదేశాల్లో నలుగురికి ఇబ్బంది కలిగించేలా న్యూసెన్స్ చేయడం వంటి పనులకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని పోలీసులు తెలిపారు. మద్యం సేవించిన వారు బాధ్యతాయుతంగా వ్యవహరించి, స్వయంగా డ్రైవింగ్ చేయకుండా క్యాబ్ సేవలను లేదా డ్రైవర్లను ఆశ్రయించాలని సూచించారు. కొత్త సంవత్సర వేడుకలను ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యులు, బంధు మిత్రులతో కలిసి క్షేమంగా, సంతోషంగా జరుపుకోవాలని పోలీస్ యంత్రాంగం కోరింది.

అగ్రంపహాడ్‌లో సమ్మక్క-సారలమ్మ జాతర

●అమ్మవార్లను దర్శించుకున్న ఎమ్మెల్యే

హన్మకొండ,డిసెంబర్ 31: మినీ మేడారంగా పేరొందిన హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం అగ్రంపహాడ్‌లో సమ్మక్క-సారలమ్మ జాతరను విజయవంతం చేయాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం అగ్రంపహాడ్‌లో సమ్మక్క-సారలమ్మను ఎమ్మెల్యే దర్శించుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సమన్వయంతో విధులు నిర్వహించాలని అధికారులకు సూచించారు. పారిశుద్ధ్యంలో నిర్లక్ష్యం వహించవద్దని, రహదారికి ఇరువైపులా విద్యుత్తు దీపాలు ఉండేలా చూసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

కాశ్మీర్‌లో మంచుదుప్పటి

శ్రీనగర్,డిసెంబర్ 31: జమ్ముకశ్మీర్ లోని కశ్మీర్ లోయ లో మంచు దుప్పటి పరుచుకుంది. కశ్మీర్ వ్యాలీలోని ప్రసిద్ధ టూరిస్ట్ స్పాట్ అయిన సోనామార్గ్‌లో తెల్లటి దూది వెదజల్లినట్టుగా మంచు పరుచుకున్నది. దాంతో కశ్మీర్ వ్యాలీ పరిసరాలన్నీ అందంగా, ఆహ్లాదకరంగా, అద్భుతంగా కనిపిస్తున్నాయి. ఆ సుందర దృశ్యాలను టూరిస్టులకు కనువిందు చేస్తున్నాయి. కశ్మీర్ వ్యాలీలో పగటి ఉష్ణోగ్రతలు పడిపోవడంతో గత కొన్ని రోజుల నుంచి మంచు విపరీతంగా కురుస్తున్నది. సన్నని దూది పింజాల్లా రాలుతున్న మంచును యాత్రికులు తెగ ఎంజాయ్ చేస్తున్నారు. కశ్మీర్ వ్యాలీ పరిసరాలన్నీ తెల్లని మంచు పరుచుకోవడంతో అక్కడి వాతావరణం ఆహ్లాదకరంగా మారింది. ఆ మంచు దృశ్యాలను సోషల్ మీడియాలో పలువురు పర్యాటకులు పంచుకున్నారు.

నేటి నుంచి రోడ్డు భద్రతా మాసోత్సవాలు : పొన్నం

హైదరాబాద్,డిసెంబర్ 31: ఈనెల 1నుంచి జరిగే జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో ప్రతి ఒకరూ పాల్గొనాలని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశిం చారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు ప్రారంభమైన తెలంగాణ రవాణాశాఖ జనవరి 1 నుంచి 31 వరకు రహదారి భద్రతా మాసోత్సవాలను అన్ని జిల్లాలు, మండలాలు, గ్రామాల్లో నిర్వహిస్తున్నట్టు తెలిపారు.**తెలంగాణ టూరిజం పాలసీతో సమగ్రాభివృద్ధి : జూపల్లి** తెలంగాణ టూరిజం పాలసీ ద్వారా సమగ్రాభివృద్ధి సాధించిందని రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. 2025లో టూరిజం శాఖ ఆధ్వర్యంలో సాధించిన ప్రగతిని, 2026లో సాధించబోయే లక్ష్యాలు, భవిష్యత్తు ప్రణాళికల గురించి బుధవారం ఆయన వెల్లడించారు. టూరిజం శాఖ పాలసీలో భాగంగా 2025-30ని అమల్లోకి తెచ్చామని తెలిపారు.



ప్రణయ్ పరీక్షలు సక్సెస్

(మొదటి పేజీ తరువాయి)

ధ్వని వేగం కంటే ఐదు రెట్లు ఎక్కువ వేగంతో ప్రయాణించగలదు. అంతేగాక తక్కువ ఎత్తులో ప్రయాణించి, శత్రువుల రాడార్‌లను తప్పించుకోగలదు. అత్యాధునిక నావిగేషన్ వ్యవస్థను కలిగివుంది. ఏకకాలంలో పలు లక్ష్యాలను ఛేధించేందుకు వివిధ రకాల వార్‌హెడ్స్‌ను మోసుకెళ్లటం దీని ప్రత్యేకత.

నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. 2026 సంవత్సరంలో అభివృద్ధి, ప్రజా సంక్షేమంలో తెలంగాణ వేగవంతమైన పురోగతిని సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.2026 నూతన సంవత్సర వేడుకలకు హైదరాబాద్ నగరం ముస్తాబైంది. నగరంలో వివిధ ప్రాంతాల్లో కొత్త సంవత్సర వేడుకలు ప్రారంభమయ్యాయి. అర్ధరాత్రి 12 గంటల వరకు వినోద కార్యక్రమాలు నిర్వహించి 2026 సంవత్సరం రాగానే పరస్పరం శుభాకాంక్షలు చెప్పుకుంటారు. కొత్త సంవత్సరంలోకి అడుగుపెట్టబోతున్న తరుణంలో రాజకీయ, సినీ, క్రీడా ప్రముఖులు సామాజిక మాధ్యమాల వేదికగా శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

ఆలయాల్లో అపచారాలు జరిగితే ఉపేక్షించం

(మొదటి పేజీ తరువాయి)

తీసుకున్నామని వెల్లడించారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ఠ చర్యలు చేపట్టాలని ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. కోనసీమ జిల్లాలోని ద్రాక్షారామం భీమేశ్వర ఆలయం వెలుపుల శివలింగాన్ని ధ్వంసం చేసిన వ్యక్తిని సీసీ కెమెరాల ఆధారంగా పోలీసులు గుర్తించి అరెస్ట్ చేశారు. ఆలయ సిబ్బందిపై కక్షతో అర్ధరాత్రి వేళ నిందితుడు ఈ దుశ్చర్యకు పాల్పడినట్లు తేలింది. దేవాదాయ శాఖ అధికారులు వెంటనే ఆలయంలో నూతన శివలింగాన్ని ప్రతిష్ఠించి పూజా కార్యక్రమాలు చేపట్టారు. నంద్యాలలో శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో వెండి వస్తువుల స్థానంలో నకిలీ వస్తువులు పెట్టిన విషయమై కర్నూలు దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్‌ను విచారణాధికారిగా నియమించాం. వెండి ఆభరణాలు తిరిగి స్వామివారికి చేరే వరకు తప్పు చేసినవారిని వదిలిపెట్టమని హెచ్చరించారు. సింహాచలం అప్పన్న ప్రసాదంలో పురుగు రావడాన్ని గుర్తించి తెలిపిన భక్తుడితో దురుసుగా ప్రవర్తించిన ఆలయ ప్రసాదం కౌంటర్ ఉద్యోగిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈవోను ఆదేశించామని అన్నారు. ఇప్పటికే ఎఫ్ఐఆర్‌ను నమోదు అయింది. ఆలయాల పరిరక్షణ, సామాన్య భక్తుల భద్రత కూటమి ప్రభుత్వం ప్రధాన లక్ష్యం. గతంలో ఎన్నడూ లేని విధంగా ముక్కోటి ఏకాదశి రోజున దేవాలయాలకు భక్తులు భారీగా తరలి వచ్చారని అని మంత్రి తెలిపారు.

ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్ న్యూస్

(మొదటి పేజీ తరువాయి)

విడుదల చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. జూన్ నెలాఖరులో183 కోట్ల రూపాయలు విడుదల చేసింది. ఆగస్టు నుంచి ప్రతినెల కనీసం 700 కోట్ల రూపాయల చొప్పున విడుదల చేస్తోంది. విడుదలైన బిల్లుల్లో గ్రాట్యూటీ, జీపీఎఫ్, సరెండర్ లీవ్, అడ్వాన్స్‌లు ఉన్నాయి.

యూరియా సరఫరాపై నిరంతర పర్యవేక్షణ

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. ప్రస్తుతం దుక్కిలో వేసుకునే డి.ఏ.పీ మరియు కాంప్లెక్స్ ఎరువులను రైతులు అధికంగా కొనుగోలు చేస్తున్నారని, మొక్కజొన్న సాగు చేస్తున్న జిల్లాలలో మరియు కొన్నిచోట్ల రైతులు ముందస్తు జాగ్రత్తగా యూరియా బస్తాలు కూడా కొనుగోలు చేస్తున్నారని మంత్రి చెప్పారు. అయితే ముందుగానే అవసరమైన మేరకు ఎరువులను రాష్ట్రానికి తెప్పించి నిల్వ ఉంచినందున రైతులకు ఎక్కడా కొరత లేకుండా సరఫరా చేస్తున్నామని స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో సుమారు 2 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు ఉన్నాయని, ఇప్పటికే రైతులకు సుమారు 4 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను పంపిణీ చేసినట్లు మంత్రి వెల్లడించారు. సొసైటీకి గానీ, రిటైల్ షాప్‌కు గానీ వచ్చే ప్రతి రైతుకూ యూరియా బస్తాలు అందుతున్నాయని చెప్పారు. మండల అధికారులు, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు, సహాయ సంచాలకులు అన్ని మండలాల్లో విస్తృతంగా పర్యటిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా యూరియా సరఫరా చేయాలని మంత్రి ఆదేశించారు. డీలర్ల వద్ద ఉన్న నిల్వల సమాచారాన్ని ఎప్పటికప్పుడు రైతులకు తెలియజేయాలని, అందరూ ఒకే కేంద్రానికి వచ్చి ఇబ్బందులు పడకుండా మండలాల్లో ఉన్న అన్ని రిటైల్ కేంద్రాల్లో యూరియా అందుబాటులో ఉంచాలని సూచించారు. ఈ-క్రాప్ అమలవుతున్న జిల్లాలలో యూరియా సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తడం లేదని మంత్రి తెలిపారు. ఇప్పటివరకు 5 జిల్లాల్లో దాదాపు లక్ష మంది రైతులు యాప్ ద్వారా 3.19 లక్షల యూరియా బస్తాలు కొనుగోలు చేసినట్లు వెల్లడించారు.

జనవరి 6 వరకు అసెంబ్లీ

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. ప్రస్తుతం దుక్కిలో వేసుకునే డి.ఏ.పీ మరియు కాంప్లెక్స్ ఎరువులను రైతులు అధికంగా అసెంబ్లీలో తీర్మానం చేయనున్నట్టు సమాచారం.ఈ అంశంపై బీజేపీ మినహా అన్ని పార్టీల సభ్యులు అంగీకారం తెల్పే అవకాశం ఉంది. జనవరి 4న ఆదివారం కావడంతో సభ జరిగే అవకాశాలు తక్కువగా ఉన్న నేపథ్యంలో 3న గోదావరి, 5న కృష్ణా జలాలపై సభలో చర్చ జరిగే అవకాశం ఉంది. తెలంగాణ నీటి వాటాల విషయంలో అధికార కాంగ్రెస్, ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ పార్టీలు ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకుంటున్న క్రమంలో ఏర్పాటు చేసిన శాసనసభా సమావేశాలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. పాలమూరు-రంగారెడ్డి, పోలవరం-నల్లమలసాగర్ ప్రాజెక్ట్‌లపై క్యూసెక్కులు, టీఎంసీలు, అంకెలు, సంఖ్యలతో రెండు పార్టీలు అసెంబ్లీ వేదికగా నీళ్ల యుద్ధానికి సిద్ధమవుతున్నాయి. నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి నేడు ప్రజాభవన్‌లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు.

కాంగ్రెస్ ముక్త భారత్ కోసం కృషి.. మా తదుపరి లక్ష్యం తెలంగాణయే: బండి

హైదరాబాద్,డిసెంబర్ 31: బెంగాల్, తమిళనాడు ఎన్నికల తరువాత బీజేపీ జాతీయ నాయకత్వం తెలంగాణపైనే దృష్టి సారించబోతుందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చెప్పారు. ఈసారి తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో బీజేపీ గెలుపుతో 'కాంగ్రెస్ ముక్త్ భారత్' లక్ష్యాన్ని సంపూర్ణం చేస్తామన్నారు. ఈరోజు కరీంనగర్ లో ఏర్పాటు చేసిన మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశంలో బీజేపీ నాయకులను ఉద్దేశించి బండి సంజయ్ మాట్లాడారు. బీజేపీ కార్యకర్తల త్యాగాలు, పోరాటాలతో కమ్యూనిస్టు కంచుకోట కేరళ మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ విజయ ధంకా మోగిం చిందని గుర్తు చేశారు. బెంగాల్‌లో బీజేపీ కార్యకర్తల ఇళ్లను ధ్వంసం చేస్తున్నా, మహిళా మోర్చా కార్యకర్తలపై అత్యాచారం చేసినా వెనకంజ వేయకుండా అక్కడి ప్రభుత్వంపై బీజేపీ పోరాటం చేస్తోందన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు బెంగాల్ ప్రభుత్వం వెన్నులో వణుకు పుట్టిస్తున్నారని చెప్పారు. హైకమాండ్ దృష్టి అంతా తెలంగాణపైనే ఉందని.. త్వరలో కేంద్రీకృతం చేయబోతోందని స్పష్టం చేశారు. బీజేపీ అధికారంలోకి రావడాన్ని ఎవరూ ఆపలేరని ధీమా వ్యక్తం చేశారు.

నూతన సంవత్సర శుభాకాంక్షలకై శాలువాలు, బొకేలు, పుష్పగుచ్ఛాలు తేవద్దు



వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

:వికారాబాద్,డిసెంబర్31(అక్షరజ్యోతి ప్రతినిధి): నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు కలెక్టర్ కార్యాలయానికి వచ్చే వారు బొకేలు, పుష్ప గుచ్ఛాలు, శాలువాలు తీసుకొని రావద్దని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పిలుపునిచ్చారు.నూతన సంవత్సరం సందర్భంగా అధికారులు, ప్రజా ప్రతినిధులు,ప్రజలు బొకేలు,శాలువాలు, పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలపడం సహజమని, వాటికి బదులుగా పేద విద్యార్థులకు ఉపయోగపడేలా నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, దుప్పట్లు ఇతర సామగ్రి ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. పేద విద్యార్థులకు ఉపయోగ పడతాయని, వాటిని త్వరలో విద్యార్థులకు పంపిణీ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.పేద పిల్లలకు విద్యా సామాగ్రి ఇవ్వడం ద్వారా పిల్లల చదువుకు ఉపయోగ పడుతాయని, చలి కాలం దుప్పట్లు అందిచడం వలన వారి ఆరోగ్యపరంగా ఉపయోగపడతాయని కలెక్టర్ తెలిపారు.

బస్సు సీట్ల కోసం ప్రయాణికుల మధ్య ఘర్షణ

- చోద్యం చూస్తున్న ఆర్టీసీ అధికారులు
- జాతర సమయంలో ప్రయాణికుల ఇక్కట్లు



వేములవాడ,డిసెంబర్31(అక్షరజ్యోతి ప్రతినిధి):బస్ సీట్ల కోసం ప్రయాణికులు తీవ్రంగా ఘర్షణ పడ్డ సంఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ బస్ స్టేషన్ లో బుధవారం రోజు చోటుచేసుకుంది.మేడారం జాతర సమీపిస్తున్న నేపథ్యంలో సరిపడా బస్సులు లేకపోవడంతో ప్రయాణికుల మధ్య తొక్కిసలాట జరిగింది.వచ్చే నెల 28 న జరగనున్న మేడారం జాతర సందర్భంగా సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను దర్శించుకునే ముందు వేములవాడ రాజన్నను దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తోంది.మేడారం వెళ్లే భక్తుల్లో తెలంగాణా రాష్ట్ర నలుమూలల నుండి 80% మంది భక్తులు వేములవాడ కు తరలి వస్తున్నారు. అయితే ప్రయాణికులకు సరిపడా బస్సులు అందుబాటులో ఉంచకపోవడంతో వరంగల్ హైదరాబాద్ బస్సుల కోసం గంటల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది.ఈ నేపథ్యంలో వరంగల్ వెళ్లేందుకు హుస్నాబాద్ డిపో కి చెందిన బస్ స్టేషన్ లోకి రావడంతో ఒక్కసారిగా సీట్ల కోసం ఎగబడ్డారు. దీనితో ప్రయాణికులు ఆడ మగ తేడా లేకుండా ఘర్షణకు దిగారు. చిన్న చిన్న పిల్లలు కాళ్ళ కింద నలిగిపోయారు.
స్థానికులు ఆర్ టి సి బస్ కండక్టర్ కలుగజేసుకోవడంతో గొడవ సద్దుమణిగింది. సామాన్యునుకి ఆర్టీసీ బస్సు ఒక అతి ముఖ్య మైన వాహనం. ప్రజల కొరకు ప్రజా ప్రభుత్వం అని బస్సు సీట్ల కోసం కుస్తీ పడుతున్న జనం గొడవ ను చోద్యం చూస్తున్న అధికారులు. ఏదేమైనప్పటికి భక్తుల రద్దీ అధికంగా ఉన్న సమయంలో స్పెషల్ బస్సులు నడపాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రయాణికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

నూతన సంవత్సర వేడుకల్లో నిబంధనలు తప్పనిసరి ఈ బయ్యారం ఎస్ఐ సురేష్ హెచ్చరిక



భద్రాద్రి కొత్తగూ డెం,డి సెంబర్31 (అక్షరజ్యోతి ప్రతినిధి):నూతన సంవత్సరం వేడుకల సందర్భంగా డీజేలు, అధిక శబ్దం వచ్చే బాక్సులు వినియోగిస్తే ఎలాంటి ఉపేక్ష ఉండదని ఎస్సై సురేష్ హెచ్చరించారు. బుధవారం పినపాక మండలం ఈ బయ్యారం పోలీస్ స్టేషన్‌లో ఆయన మాట్లాడుతూ, ప్రజలు సంతోషాల నడుమ ప్రశాంత వాతావరణంలో వేడుకలు నిర్వహించుకోవాలని సూచించారు. డిసెంబర్ 31న రోడ్లపై కేక్ కట్టింగ్, నిబంధనలకు విరుద్ధంగా డీజేలు ఏర్పాటు చేయడం, శబ్ద కాలుష్యం సృష్టించడం వంటి చర్యలపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.
మద్యం మత్తులో వాహనాలు నడపడం, రాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, త్రిబుల్ రైడింగ్, సైలెన్సర్లు తీసివేసి వాహనాలు నడిపితే కఠిన ంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. ప్రజలు, యువత తమ కుటుంబ సభ్యులతో కలిసి ఇంట్లోనే సురక్షితంగా వేడుకలు జరుపుకోవాలని కోరుతూ, ముందస్తుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

పంచాయతీలలో సమస్యల పరిష్కార దిశగా అడుగులు వేస్తున్న సర్పంచులు



భద్రాద్రి కొత్తగూడెం,డిసెంబర్31 (అక్షరజ్యోతి ప్రతినిధి):పినపాక మండలంలో నూతనంగా గెలిచిన సర్పంచులు గ్రామపంచాయతీలో నెలకొన్న సమస్యల పరిష్కార దిశగా ఒక్కొక్క అడుగు ముందుకు వేస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం పాండురంగాపురం, టీ కొత్తగూడెం గ్రామపంచాయతీ పరిధిలో ఈసంభవతి, సుమలత ఆధ్వర్యంలో విధి దీపాలు ఏర్పాటు చేశారు. భూపాలపట్నం గ్రామపంచాయతీ సర్పంచ్ స్వప్న ఆధ్వర్యంలో గిరిజన ఆశ్రమ పాఠశాల ఆవరణ, ప్రధాన రహదారిపై పిచ్చి మొక్కల తొలగింపు కార్యక్రమాన్ని చేపట్టారు. అలాగే టీ కొత్తగూడెం సర్పంచ్ సుమలత ప్రాథమిక పాఠశాలను పరిశీలించి అక్కడ భోజనాన్ని పరిశీ లించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. ఈ కార్య క్రమంలో ఆయా గ్రామ పంచాయతీల ఉపసర్పంచులు, వార్డు మెంబర్లు , గ్రామస్తులు పాల్గొన్నారు.

మండల అధికారులను మర్యాదపూర్వకంగా కలిసిన సర్పంచుల ఫోరం ప్రధాన కార్యదర్శి వూట్కూరి శ్రీలత-రాజశేఖర్ రెడ్డి



జగిత్యాల,డిసెంబర్ 31(అక్షరజ్యోతి ప్రతినిధి):కొడిమ్యాల మండలంలోని వివిధ అధికారులను నూతనంగా ఎన్నికైన మండల సర్పంచుల ఫోరం ప్రధాన కార్యదర్శి వూట్కూరి శ్రీలత-రాజశేఖర్ రెడ్డి మర్యాదపూర్వకముగా కలిశారు.మండల తహసీల్దార్ కిరణ్ కుమార్, మండల అభివృద్ధి అధికారి స్వరూప , సీనియర్ అసిస్టెంట్ సురేష్ , మరియు మండల ఐకెపి ఏపిఎం మల్లేశం, వీరా కుమార్ లను వారి కార్యాలయంలో కలిశారు. గ్రామమం లోని ప్రజా సమస్యలపై, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రస్తావించారు. గ్రామంలోని త్రాగునీటి సమస్య, పారిశుద్ధ్య హెల్త్ సెంటర్ పనుల ప్రారంభము, చెప్యాల ఎక్స్ రోడ్ వద్ద తాగునీటి సమస్య, వీధి దీపాలు రోడ్లు మరమ్మత్తుల గురించి విన్నవించారు. గ్రామ సమస్యల పరిష్కారానికి సహకారం అందించాలని కోరినారు. వీరితో పాటు చెప్యాల గ్రామ మాజీ సర్పంచ్ వూట్కూరి రాజశేఖర్ రెడ్డి మరియు ఆర్ టి ఐ జిల్లా అధ్యక్షుడు అక్కపెల్లి రవీందర్, కార్తీక్ రెడ్డి, కల్పన పాల్గొన్నారు.

యాసంగి సీజన్‌కు ఎరువుల కొరత లేదు జిల్లా వ్యవసాయ సహాయ అధికారి తాతారావు

భద్రాద్రి కొత్తగూడెం,డిసెంబర్31(అక్షరజ్యోతి ప్రతినిధి): యాసంగి సీజన్‌కు ఎరువుల కొరత లేదని జిల్లా వ్యవసాయ సహాయ అధికారి తాతారావు తెలిపారు. బుధవారం పినపాక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ కార్యాలయం వద్ద సంఘం సిబ్బంది, రైతులతో కలిసి ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. రైతులకు ఇబ్బంది లేకుండా యూరియా సరఫరా చేస్తున్నామని తెలిపారు. అలాగే రైతులు లైన్లో నుంచి ఉన్నప్పుడు ఎండ తగలకుండా టెంట్లు, తాగునీటి సౌకర్యం సైతం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జూన్ నెల నుంచి ఇప్పటివరకు రైతులకు మొత్తం 38,098 మెట్రిక్ టన్నుల ఎరువులు సరఫరా చేసినట్లు తెలిపారు.జిల్లాలో 31 సొసైటీ కేంద్రాలు, 10 అగ్రోస్ కేంద్రాలు, ఒక డీసీఎంఎస్, అలాగే 364 ప్రైవేట్ ఎరువుల దుకాణాలు కలిపి మొత్తం 406 కేంద్రాల ద్వారా ఎరువుల పంపిణీ జరుగుతున్నదని వివరించారు. ప్రస్తుతం జిల్లాలో 6,732 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని, రైతులు ఎలాంటి ఆందోళన



చెందాల్సిన అవసరం లేదన్నారు.ఈ యాసంగి సీజన్‌లో వరి, మొక్కజొన్న పంటలు సాగు చేసిన రైతులకు అవసరమైన యూరియా సహా ఇతర ఎరువులు సమృద్ధిగా ఉన్నాయని చెప్పారు. ఎరువుల సరఫరా వ్యవస్థపై జితేష్ వి పాటిల్ జిల్లా కలెక్టర్ , రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు పర్యవేక్షణలో నిరంతర చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారా రైతులు తమ మొబైల్ ఫోన్ నుంచే యూరియాను ఇంటి వద్ద నుంచే బుక్ చేసుకునే సౌకర్యం ఉందని వెల్లడించారు. ఇప్పటికే రాష్ట్రంలోని 10 జిల్లాల్లో ఈ యాప్ విజయవంతంగా అమలులో ఉందని, దీనివల్ల దుకాణాలు, సొసైటీ కేంద్రాల వద్ద క్యూలైన్లలో వేచి ఉండాల్సిన అవసరం ఉండదని చెప్పారు. అనంతరం రైతులతో మాట్లాడుతూ గత పంటకు యూరియా అందించిన వివరాలను తెలుసుకున్నారు. యూరియా నిర?యించిన ధరకే అమ్ముతున్నారా అధిక ధరలకు అమ్ముతున్నారా అంటూ రైతులను అడిగి తెలుసుకున్నారు. రైతులు విత్తనాలు, ఎరువుల మందులు కొన్న వెంటనే రసీదు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. రసీదు ఇవ్వని దుకాణాలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, ఏఈఓ లు, సహకార సంఘ కార్యాలయం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

జిల్లాలో నూతన సంవత్సర వేడుకల సందర్భంగా నిబంధనలు ఖచ్చితంగా పాటించాలి

- నూతన సంవత్సర వేడుకల్లో డీజే లకు అనుమతి లేదు.
- ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు మరియు వాహన తనిఖీలు
- జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, ఐపీఎస్



వికారాబాద్,డిసెంబర్31(అక్షరజ్యోతిప్రతినిధి): నూతన సంవత్సర వేడుకల సందర్భంగా జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, శాంతిభద్రతలను కాపాడేందుకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ శ్రీమతి స్నేహ మెహ్రా, ఐపీఎస్ తెలిపారు. పోలీస్ నిబంధనలను అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు.జిల్లాలో పెద్ద సంఖ్యలో ఉన్న ఫామ్‌హౌస్‌లు, రిసార్టులు మరియు పర్యాటక ప్రాంతాల యజమానులు తప్పనిసరిగా సంబంధిత అధికారుల నుండి ముందస్తు అనుమతి తీసుకోవాలని మరియు ప్రభుత్వం సూచించిన సమయ పాలనను ఖచ్చితంగా పాటించాలని ఎస్పీ ఆదేశించారు. నూతన సంవత్సర వేడుకల సమయంలో జిల్లాలో ఎక్కడా డీజే సిస్టమ్‌లకు అనుమతి లేదని ఆమె స్పష్టం చేశారు.మద్యం సేవించి వాహనాలు నడపవద్దని ఎస్పీ ప్రజలను హెచ్చరించారు. వేడుకల పేరుతో మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ మద్యం సరఫరా లేదా ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.ముఖ్యంగా మైనర్లకు మద్యం సరఫరా చేస్తే నిర్వాహకులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.అతి ఉత్సాహంతో అర్ధరాత్రి వేళ ద్విచక్ర వాహనాలపై అతివేగంగా వెళ్లడం, పెద్ద పెద్ద శబ్దాలు చేస్తూ ప్రజలకు ఇబ్బంది కలిగించడం లేదా ఈవ్ టీజింగ్‌కు పాల్పడటం వంటి పనులు చేయవద్దని యువతను ఎస్పీ కోరారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం పూర్తిగా నిషేధించబడింది.జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఎస్సైలు/ఓ లు ప్రత్యేక బృందాలతో కలిసి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు మరియు విస్తృత వాహన తనిఖీలు నిర్వహిస్తారని ఎస్పీ తెలిపారు. వేడుకల ముసుగులో ఎక్కడైనా ఈవ్ టీజింగ్ సంఘటనలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని, వీటిని షీ టీమ్ అధికారులు నిశితంగా గమనిస్తారని పేర్కొన్నారు. అదనంగా, వేడుకలను పర్యవేక్షించడానికి ప్రత్యేక అధికారులను నియమించారు. వికారాబాద్ జిల్లా ప్రజలు పోలీసులకు సహకరించి, నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని జిల్లా ఎస్పీ తెలిపినారు. నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని ఆమె పేర్కొనడం జరిగింది.

ఉన్నత చదువుల్లోనే ఉజ్వల భవిష్యత్తు....



నుల్తానాబాద్/పెద్దపల్లి,డిసెంబర్31(అక్షరజ్యోతి ప్రతినిధి):పాఠశాల పిల్లలు పుస్తకాలను ఇష్టపడుతూ ఉన్నతమైన చదువులు చదివితేనే వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, సామాజిక సేవకుడు, ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య అన్నారు. బుధవారం కాల్వశ్రీరాంపూర్ మండలం ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో భోజన విరామ సమయంలో ముందస్తుగా నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాలను అందంగా అలంకరించి, 3 కిలోల కేక్ కట్ చేసి, పిల్లలు సంబరాలు జరుపుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య, పాఠశాల చిన్నారులు మంద రిషిత, తన్మయిల చేత కేక్ కట్ చేయించారు. పిల్లలందరూ సంతోషంగా ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఈర్ల సమ్మయ్య మాట్లాడుతూ ఒక ప్రాంతం అభివృద్ధి చెందాలంటే అది విద్యతోనే సాధ్యమవుతుందని, అన్ని వర్గాల ప్రజలు కలిసికట్టుగా ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని ఆయన కోరారు. ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పిల్లలకు ప్రత్యేక తరగతులను నిర్వహిస్తూ వారిని అదుతేంగా తయారు చేస్తున్నామని, త్వరలోనే వారికి రీడింగ్,
రైటింగ్ పోటీలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు
అమృత, సురేష్ కుమార్, మంద శ్రీవాణి, ఎడ్ల స్రవంతి, పిల్లలు, పలువురు పాల్గొన్నారు.

మహిళా అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి



- మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి
- నారి మహిళా ఆరోగ్య సంకల్పం లో భాగంగా సానిటరీ న్యాప్ కిన్స్ పంపిణి.

జగిత్యాల,డిసెంబర్31(అక్షరజ్యోతిప్రతినిధి): మహిళా అభ్యున్నతికి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి అన్నారు. మహిళా కాంగ్రెస్ జాతీయ అధ్యక్షురాలు ఆల్క లంబా, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతా రావు ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లాలోని ధర్మపురి నియోజకవర్గం పట్టన కేంద్రంలో మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో నారీ మహిళా ఆరోగ్య సంకల్పం ప్రియదర్శిని ఉడాన్ (సానిటరీ న్యాప్ కిన్) కార్యక్రమం లో భాగంగా పట్టణంలోని మహిళలలకు న్యాప్ కిన్స్ ను పంపిణి చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు విజయలక్ష్మిదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ నారీ న్యాయ్ కార్యక్రమం ద్వారా మహిళా ఆరోగ్యం, సంక్షేమం, అభివృద్ధి దిశగా కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతుందన్నారు. రాష్ట్రంలో మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతా రావు నాయకత్వంలో దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో తెలంగాణ మహిళా కాంగ్రెస్ నిలిచిందన్నారు. ఇలా దేశంలో మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేపట్టిన సభ్యత్వం ద్వారా వచ్చిన నిధులను సద్వినియోగం చేసేందుకు ఉడాన్ ప్రియదర్శిని కార్యక్రమం ద్వారా న్యాప్ కిన్ లను పంపిణి చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళా సంక్షేమం కు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. ప్రతి పథకాన్ని మహిళా పేరు పైన ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఘనత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, సిఎం రేవంత్ రెడ్డికే దక్కిందన్నారు. రాష్ట్రం లో కోటి మంది మహిళలను కోటిశ్వరులను చెయ్యడమే లక్ష్యం గా ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు. జిల్లా లో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మాజి మంత్రి జీవన్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు పొలాస నందయ్య సహకారంతో జిల్లాలో మహిళా కాంగ్రెస్ పటిష్టత దిశగా సమిష్టిగా ముందుకె ళ్తామ న్నారు. ప్రజలు ముఖ్యంగా మహిళా
లోకం కాంగ్రెస్ పార్టీని ప్రభు త్వం ను ఆదరించి, ఆశీర్వాదం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో మహిళా కాంగ్రెస్ బాధ్యులు నాగ లక్ష్మీ,
సంతోషి,మమత, అనిత , అలిశెట్టి మమత తో పాటు మహిళలు తదితరులు ఉన్నారు.

కల్లెడ చిన్నారులకు అండగా నిలిచిన మానవత్వం

● సత్యసాయి సేవా సమితి సేవలు ఆదర్శనీయం



జగిత్యాల,డిసెంబర్31(అక్షరజ్యోతి ప్రతినిధి): జగిత్యాల జిల్లా కల్లెడ గ్రామంలో తల్లిదండ్రులను కోల్పోయి అనాథలుగా మిగిలిన ముగ్గురు చిన్నారుల దుస్థితి ప్రతి ఒక్కరి హృదయాలను కదిలిస్తోంది. ఈ విషాద ఘటనపై స్పందించిన భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సమితి, జగిత్యాల, మానవత్వానికి నిదర్శనంగా నిలుస్తూ ఆ చిన్నారులకు భరోసా కల్పించింది. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల ద్వారా విషయం తెలుసుకున్న సత్యసాయి సేవా సమితి సభ్యులు వెంటనే కల్లెడ గ్రామానికి చేరుకొని, పిల్లల పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు. గ్రామ మాజీ సర్పంచ్ గంగాధర్‌ను సంప్రదించి పూర్తి వివరాలు తెలుసుకున్న అనంతరం, ప్రస్తుతం వృద్ధులైన అమ్మమ్మ, తాతయ్య పిల్లలను చూసుకుంటున్నారని గుర్తించారు. గ్రామ పెద్దలు, బంధువులు కలిసి త్వరలోనే పిల్లలను ప్రభుత్వ హాస్టల్‌లో చేర్చడంతో పాటు వారి పేరుతో బ్యాంకు ఖాతా ప్రారంభించే ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ పరిస్థితిని గమనించిన భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సమితి వెంటనే స్పందించి, భక్తుల సహకారంతో తక్షణ సాయం అందించింది. ఒక నెలకు సరిపడే 25 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు, పిల్లలకు అవసరమైన స్నాక్స్, దుప్పట్లు అందజేశారు. అంతేకాకుండా పిల్లల చదువు బాధ్యతను కూడా సంస్థ స్వీకరిస్తుందని హామీ ఇచ్చారు. ఇప్పటికే భక్తుల సహకారంతో సమకూరిన సుమారు రూ.35 వేల మొత్తాన్ని పిల్లల పేరున బ్యాంకు ఖాతా తెరిచి ఎఫ్‌డీ రూపంలో భద్రపరచనున్నట్లు తెలిపారు.ఈ సేవా కార్యక్రమానికి అనేక మంది దాతలు స్పందించి తమ వంతు సహకారాన్ని అందించారు. మంచిర్యాలకు చెందిన ఎల్ఐసీ ఏజెంట్ పురుషోత్తం రూ.5,000 విరాళం అందించగా, దుబాయ్‌లో నివసిస్తున్న సారంగాపూర్ వాసి చుక్క అంజి రూ.2,001 విరాళం అందించారు. కోరుట్ల మండలం మాదాపూర్ తపాల కార్యాలయంలో పనిచేస్తున్న అహోబిలం సుష్మ రూ.516 విరాళం అందించారు. సారంగాపూర్ గ్రామానికి చెందిన యువ రైతు ఏలేటి రాజేశ్వర రెడ్డి రూ.1,111 సహాయం చేయగా, వరంగల్‌కు చెందిన బోదె హిందు రెడ్డి రూ.2,000, సారంగాపూర్‌కు చెందిన సూర కోటేశ్వర్ రెడ్డి రూ.1,000, మహబూబాబాద్ కు చెందిన చోళ ఇన్సూరెన్స్ బ్రాంచ్ మేనేజర్ సాగర్ 2 వేలు, రామిడి తిరుపతిరెడ్డి 3000 విరాళంగా అందించారు. ఇదే సమయంలో జగిత్యాలకు చెందిన ప్రముఖ పిల్లల వైద్యులు, అరుణ హాస్పిటల్ అధినేత డాక్టర్ ఎల్లాల శ్రీనివాస్ రెడ్డి తక్షణమే స్పందించి తన ఆసుపత్రి సిబ్బందిని గ్రామానికి పంపించి పిల్లల ఆరోగ్య పరిస్థితిని పరిశీలింపజేశారు. అవసరమైన నిత్యావసరాలు అందించడంతో పాటు, భవిష్యత్తులో కూడా వైద్య సహాయం అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ సేవా కార్యక్రమంలో భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సమితి కన్వీనర్ బట్టు రాజేందర్, ఉత్తూరి గంగాధర్, ఠాకూర్ నారాయణ్ సింగ్, పిప్పరి రాజేందర్, వంగల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు. అనాథలైన చిన్నారులకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరిపై భగవాన్ శ్రీ సత్యసాయి అనుగ్రహం ఎల్లవేళలా ఉండాలని సేవా సమితి సభ్యులు ప్రార్థించారు.ఈ సంఘటన మరోసారి సమాజంలో మానవత్వం ఇంకా బతికే ఉందని నిరూపించింది.

రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన

● శ్రీకృష?వేణి టాలెంట్ స్కూల్లో పోలీసుల సదస్సు



జగిత్యాల,డిసెంబర్31(అక్షరజ్యోతి ప్రతినిధి): పట్టణంలోని బీట్ బజార్ ప్రాంతంలో ఉన్న శ్రీక?ష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత నియమాలపై అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా పట్టణ సీఐ కరుణాకర్ మాట్లాడుతూ, రోజురోజుకు పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను తగ్గించాలంటే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉందన్నారు. వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా సీట్‌బెల్ట్, హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనం నడపకూడదని, అతివేగం ప్రమాదాలకు దారితీస్తుందని హెచ్చరించారు. ట్రాఫిక్ సిగ్నల్స్‌ను గౌరవించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని స్పష్టం చేశారు.ట్రాఫిక్ ఎస్ఐ మల్లేశం మాట్లాడుతూ, విద్యార్థులు చిన్నతనంలోనే ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంచుకుంటే భవిష్యత్తులో బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదుగుతారని అన్నారు. ట్రాఫిక్ సిగ్నల్స్ అర్థం, వాటి ప్రాముఖ్యతను వివరించారు. రాబోయే రోజుల్లో సమాజానికి ఆదర్శంగా నిలిచేలా ప్రవర్తించాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ రవీందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ జ్యోతి, ఉపాధ్యాయులు ఫిరోజ్, జానకిరామ్‌తో పాటు పలువురు తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.రోడ్డు భద్రతపై ఇలాంటి అవగాహన కార్యక్రమాలు విద్యార్థుల జీవితాల్లో కీలక పాత్ర పోషిస్తాయని నిర్వాహకులు అభిప్రాయపడ్డారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుంది

● జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





మంచిర్యాల,డిసెంబర్31(అక్షరజ్యోతి ప్రతినిధి):ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని మంచిర్యాల పట్టణంలో గల పద్మనాయక కళ్యాణమండపం ఏర్పాటు చేసిన కళ్యాణలక్ష్మి/ షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమంతో పాటు మహిళల ఆత్మగౌరవాన్ని పెంపొందించే విధంగా ప్రభుత్వం అనేక కార్యక్రమాలు ప్రవేశపెట్టి సమర్థవంతంగా అమలు చేస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా పేదింటి ఆడపిల్ల పెళ్లికి ప్రభుత్వం కళ్యాణలక్ష్మి/ షాదీ ముబారక్ ద్వారా నగదు అందజేస్తుందని తెలిపారు. మంచిర్యాల మండలానికి చెందిన 95 మంది, హాజీపూర్ మండలానికి చెందిన 43 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు.మంచిర్యాల శాసనసభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల ఆర్థిక అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చి ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా అనేక వ్యాపారాలలో అభివృద్ధి చెందే దిశగా ప్రోత్సహిస్తుందని తెలిపారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం, గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ ఆరోగ్యశ్రీ వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా అనేక వ్యాపార రంగాలలో ప్రోత్సహిస్తూ పెట్రోల్ బంకులు, సౌర విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ల వంటి అనేక పథకాలను అమలు చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల, హాజీపూర్ మండల తహసిల్దార్లు రఫతుల్లా, శ్రీనివాస్ రావు దేశ్ పాండే, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సేవకు పరమార్థం ఎస్టియు

● రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క



ములుగు,డిసెంబర్31(అక్షరజ్యోతి ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రంలో వివిధ యాజమాన్యాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు నిస్వార్థంగా సేవ చేస్తూ, అన్ని ఉపాధ్యాయ సంఘాలకు మాతృ సంఘంగా ఉంటూ ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటున్న ఉపాధ్యాయ సంఘం ఎస్టీయూ మాత్రమే అని రాష్ట్ర గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖ మాత్యులు డాక్టర్ దానసరి అనసూయ సీతక్క తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని మంత్రిగారి క్యాంపు కార్యాలయంలో ఎస్టియు రాష్ట్ర సంఘం రూపొందించిన డైరీ మరియు క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 79 సంవత్సరాల పాటు ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరిస్తూ, ప్రభుత్వాన్ని సమన్వయం చేసుకుంటూ, నిస్వార్థంగా సేవ చేస్తున్న సంఘం ఎస్టీయూ అని, మిగతా ఉపాధ్యాయ సంఘాలకు మాతృ సంఘం ఎస్టీయూ మాత్రమే అని తెలిపారు. ములుగు జిల్లాలో పనిచేస్తున్న ఉపాధ్యాయులందరికీ తలలో నాలుకలాగా పనిచేస్తున్న సంఘం ఎస్టియు అని ఆమె పేర్కొన్నారు. అన్ని సంఘాల కంటే ముందు డైరీ మరియు క్యాలెండర్లను రూపొందించి ఆవిష్కరిస్తున్న ఎస్ టి యు ఉపాధ్యాయ సంఘాన్ని ఆమె అభినందించారు. ఉపాధ్యాయుల సమస్యలను ముఖ్యమంత్రితో మాట్లాడి పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శిరుప సతీష్ కుమార్, మంచర్ల టవి వీరభద్రం, ఆర్థిక కార్యదర్శి పోరిక శంకర్, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి ఏళ్ల మధుసూదన్, రాష్ట్ర అకడమిక్ కన్వీనర్ సోలం కృష?య్య, ములుగు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మహమ్మద్ హమీద్, డేగలశంకర్, తాడ్వాయి మండల అధ్యక్ష, కార్యదర్శులు కందిక రాజు, రస్ పుత్ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరిస్తాం:

బుధవారం ఎస్టియు డైరీ ని ఆవిష్కరించిన సందర్భంగా ములుగు జిల్లా ఎస్టియు ఉపాధ్యాయ సంఘం బృందం మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల కామన్ జాయినింగ్ తేదీ గురించి మంత్రి గారికి ప్రాతినిధ్యం చేయగా ముఖ్యమంత్రితో మాట్లాడి మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల కామన్ జాయినింగ్ తేదీ ని నిర?యించి ఉపాధ్యాయులందరికీ ఒకే తేదీ వచ్చేలాగా అమలు చేసేలా చూస్తానని ఆమె తెలిపారు. అదేవిధంగా మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు హెల్త్ కార్డుల మంజూరు గురించి, 010 పద్దు కింద వేతనాలు ఇప్పించడం గురించి మంత్రి గారు సానుకూలంగా స్పందించినట్లు ఎస్ టి యు ములుగు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శిరుప సతీష్ కుమార్, మంచర్ల టవి వీరభద్రం, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి ఏళ్ల మధుసూదన్ తెలిపారు.

జగిత్యాల జిల్లా విశ్వహిందూ పరిషత్ సమావేశం





జగిత్యాల డిసెంబర్31(అక్షరజ్యోతి ప్రతినిధి):జగిత్యాలలోని జిల్లా కార్యాలయంలో బుధవారం విశ్వహిందూ పరిషత్ జిల్లా సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో క్షేత్రస్థాయి సంఘటన మంత్రి గుమ్ముల సత్యం పాల్గొన్నారు. వీరి సమక్షంలో ఈరోజు జిల్లా ఉపాధ్యక్షులుగా డాక్టర్ గడ్డం వేణుగోపాల్ రెడ్డి, జిల్లా అర్చక మందిర పురోహిత సహా ప్రముక్ గా శివనాత్రి చిరంజీవి, నగర సహ కార్యదర్శి గా గడ్డం మృదుల రెడ్డి నగర ఉపాధ్యక్షురాలుగా వరికోటి శైలజ లను నియమించడం జరిగింది. ఇట్టి సమావేశంలో విభాగ్ కార్యదర్శి అయోధ్య రవీందర్, జిల్లా అధ్యక్షుడు బోయని పద్మాకర్, జిల్లా కార్యదర్శి కస్తూరి రాజన్న, జిల్లా కోశాధికారి మామిడాల రాములు, జిల్లా సహ కార్యదర్శి గాజోజు సంతోష్ కుమార్, నగర అధ్యక్షులు జిట్టవేణి అరుణ్ కుమార్, కార్యదర్శి భూమేష్, వడ్లగట్ట పరందాం, ఏలిగందుల రాజేంద్రప్రసాద్ ,దుర్గం కృష?,జిల్లా ఉపాధ్యక్షులు, మండల అధ్యక్షులు గ్రామ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

చిన్నాపూర్ ఉపాధి హామీ పనులను ప్రారంభించిన గ్రామ సర్పంచ్



జగిత్యాల డిసెంబర్ 31(అక్షర జ్యోతి ప్రతినిధి): చిన్నాపూర్ గ్రామపంచాయతీలో ఉపాధి హామీ పనులను గ్రామ సర్పంచ్ గట్టు శారద గంగారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చట్ట శ్రీనివాస్ వార్డు సభ్యులు నల్ల తీగల శారద,నగేష్ వంతడుపుల విజయ్, గజ్జల రేణుక, జనార్దన్, కుంటాల నాగరాజు, పంచాయతీ కార్యదర్శి సతీష్, ఫీల్డ్ అసిస్టెంట్ గడ్డం రమేష్, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

జాతీయస్థాయి అథ్లెటిక్ గా కాంటేవాడ రాధ ఎంపిక
రాష్ట్రస్థాయి 200మీ. మరియు 400మీ. పరుగులో బంగారు పతకాలు



8ఇంక్లైన్ కాలనీ,డిసెంబర్31(అక్షరజ్యోతి ప్రతినిధి):మాస్టర్స్ అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియం, కరీంనగర్ నందు నిర్వహించిన 12వ రాష్ట్రస్థాయి మాస్టర్స్ అథ్లెటిక్ పోటీలలో 50o మహిళ విభాగం 400 మరియు 200 మీటర్ల పరుగు పందాలలో పెద్దపల్లి జిల్లా నుండి పాల్గొన్న 8వ కాలనీకి చెందిన కాంటేవాడ రాధ మొదటి స్థానంలో నిలిచి రెండు బంగారుపతకాలను కైవసం చేసుకున్నారు. సింగరేణి ఆర్జీ3 ఓసీ1 గని ఉద్యోగి కాంటేవాడ బుగ్గాజీ భార్య కాంటేవాడ రాధ గత 3సంవత్సరాలుగా అథ్లెటిక్ గా రాణిస్తున్నారు. ఈ ఈవెంట్ లో మొదటి స్థానంలో నిలిచిన రాధకు మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు,కార్యదర్శులు గజవెల్లి పురుషోత్తం, కల్లెం మహేందర్ రెడ్డి అభినందనలు తెలుపుతూ జనవరి 30 నుండి రాజస్థాన్ రాష్ట్రం అజ్మీర్ లోని పటేల్ స్టేడియంలో జరిగే జాతీయస్థాయి పోటీలకు ఎంపికై పాల్గొంటుందని తెలిపారు. జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన రాధకు బంగారు పథకాలు మరియు ప్రశంసపత్రాలను తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి, కోశాధికారి ఆర్.ప్రభుకుమార్, డి. లక్ష్మీ సమక్షంలో మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోషియేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ప్రొఫెసర్ డాక్టర్ శ్రీధర్ చాట్ల అందజేశారు. ఒక గృహిణిగా ఉంటూ, జాతీయస్థాయి అథ్లెటిక్ గా రాణిస్తున్నందుకు రాధకు, ఆమెను ప్రోత్సహించి, మంచి తర్ఫీధునిచ్చే తన గురువుగా ఉన్న తన భర్త బుగ్గాజీలకు పలువురు అభినందనలతో పాటు శుభాకాంక్షలు తెలిపారు.

విధి విసిరిన వల.. కల్లలైన కల..
బీటెక్ విద్యార్థి దుర్మరణం



అబ్దుల్లాపూర్,డిసెంబర్31(అక్షరజ్యోతి ప్రతినిధి): కష్టపడి చదివి బీటెక్ చివరి సంవత్సరం వచ్చింది. కోర్సు పూర్తయితే మంచి ఉద్యోగం.. లేదంటే మంచి చదువులకు వెళ్లాలన్న ఆ యువతి కలలు ఒక క్షణంలో కల్లలయ్యాయి. పరీక్ష రాసేందుకు బైక్ పై వెళుతుండగా..మరో బైకు ఢీకొట్టడంతో లారీ చక్రాల కింద పడి ప్రాణాలు కోల్పోయింది. విధి విసిరిన పరీక్షలో ఓడిపోయింది. అబ్దుల్లాపూర్ మెట్ ఠాణా పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం దిల్సుఖ్‌నగర్ కు చెందిన బండెల నరసింహ కుమార్ కూతురు బి. హంస లేఖ(22) అబ్దుల్లాపూర్‌మెట్ లోని బ్రిలియంట్ కళాశాలలో బీటెక్ (సిఎస్ఈ) చివరి సంవత్సరం చదువుతోంది.మంగళవారం బాటసింగారం పరిధి పిగ్లీపూర్ లోని అన్నమాచార్య కళాశాలలో పరీక్ష రాయాల్సి ఉంది. దీంతో మిత్రులు గణేష్ దీప్తి లతో కలిసి బైక్ పై బయలుదేరారు. గణేష్ వాహనం నడుపుతుండగా దీప్తి, హంసలేఖ వెనుక కూర్చున్నారు. విజయవాడ జాతీయ రహదారి సర్వీస్ రోడ్డులో బాటసింగారం పరిధి సింగరేణి కాలనీ కాలనీ ప్రాంతంలో లారీని ఓవర్టేక్ చేస్తుండగా ఎదురుగా బ్రిలియంట్ కళాశాలలో పరీక్ష రాసేందుకు వెళుతున్న సెయింట్ మేరీస్ కళాశాల విద్యార్థులు సాయి గణేష్, భాను ప్రకాష్ ల ద్విచక్ర వాహనం ఢీ కొట్టింది ఈ క్రమంలో హంసలేఖ లారీ చక్రాల కింద పడి అక్కడికక్కడే మృతి చెందింది గాయపడిన గణేష్,దీప్తి,సాయి గణేష్,భాను ప్రకాష్ లను చికిత్స నిమిత్తం హయత్ నగర్ లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు గణేష్,దీప్తి, భాను ప్రకాష్ ఆస్పత్రి నుంచి డిశ్చార్జి కాగా సాయి గణేష్ ఇంకా చికిత్స పొందుతున్నట్లు పోలీసులు తెలిపారు.

నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎన్ హెచ్ ఆర్ సి. నిర్మల్ జిల్లా అధ్యక్షులు ఎంఏ వకీల్



నిర్మల్,డిసెంబరు31(అక్షరజ్యోతి ప్రతినిధి): జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) నిర్మల్ జిల్లా అధ్యక్షులు ఎంఏ వకీల్ నిర్మల్ జిల్లా ప్రజలకు, అధికారులకు, అనధికారులకు, ప్రజాప్రతినిధులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అందరూ అనుకున్న లక్ష్యంతో పనిచేయాలని ప్రజలందరూ క్షేమంగా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి, రిటైర్డ్ ఏఎస్ఐ ఇస్మాయిల్ ఖాన్, జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల మోజేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్ హెచ్ ఆర్ సి. ఎల్కతుర్తి మండల కమిటీ ఏర్పాటు

- మండల అధ్యక్షులుగా డాక్టర్ ఆడెపు కపీవర్ధన్, ప్రధాన కార్యదర్శిగా అంబాల శ్రీనివాస్
- నియామకాలు అందించిన హనుమకొండ జిల్లా అధ్యక్షులు డాక్టర్ బండి సదానందం



ఎల్కతుర్తి,డిసెంబర్31(అక్షరజ్యోతి ప్రతినిధి): జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య ఆదేశాల మేరకు బుధవారం హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కమిటీ కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి హనుమకొండ జిల్లా అధ్యక్షులు డాక్టర్ బండి సదానందం ముఖ్య అతిథిగా హాజరై సంస్థ విధివిధానాలను తెలియజేశారు. అవినీతి అక్రమాలకు తావులేని సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం ఎల్కతుర్తి మండల కమిటీని నియమించారు. మండల అధ్యక్షులుగా డా. ఆడేపు కపీవర్ధన్, ఉపాధ్యక్షులుగా అంబాల శ్రీనివాస్, ప్రేమ్, ప్రధాన కార్యదర్శిగా జక్కరాజు కిస్టారావు,సంయుక్త కార్యదర్శి శ్రీపతి శ్రీనివాస్,ప్రచార కార్యదర్శి వేముల శివక కృష?,అధికార ప్రతినిధిగా సుకినే చిరంజీవిలకు నియామక పత్రాలు అందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన మహేష్, హనుమకొండ మండల అధ్యక్షుడు చల్లగురుగుల కుమార్, దొడ్డిపాక ప్రేమ్ చందు, చల్ల ప్రతాప్ రెడ్డి, వాసు,చిలుకమారి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

37 వార్డు, జాలరి పేటలో సామాజిక పెన్షన్ల పంపిణీ

- కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్



విశాఖపట్నం,డిసెంబర్31(అక్షరజ్యోతి ప్రతినిధి): దక్షిణ నియోజకవర్గంలోని 37వ వార్డు పరిధిలో ఉన్న జాలారిపేట వద్ద ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే వంశీక కృష శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ నూతన సంవత్సరం కావడంతో ప్రజలు పండుగను సంతోషంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో ఒక రోజు ముందుగానే లబ్ధిదారులకు పెన్షన్లు అందజేసి వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.అదేవిధంగా లబ్ధిదారులతో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ కాసేపు ముచ్చటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు అనంతరం స్థానిక ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో నిర్వహించిన ముందస్తు నూతన సంవత్సర వేడుకలో పాల్గొని, కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు, ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

ఎన్ హెచ్ ఆర్ సి. రంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా మహమ్మద్ యాసిన్

- ప్రధాన కార్యదర్శిగా గిన్నె మహేందర్
- నియామక పత్రాలు అందించిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య



ఇబ్రహీంపట్నం,డిసెంబర్31(అక్షరజ్యోతి ప్రతినిధి): జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రంగారెడ్డి జిల్లా కమిటీని బుధవారం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య ప్రకటించారు. జిల్లా అధ్యక్షులుగా మహమ్మద్ యాసిన్, ప్రధాన కార్యదర్శిగా గిన్నె మహేందర్ లను నియమిస్తూ నియామక పత్రాలు అందించారు. రాష్ట్ర కమిటీ ఈసీ సభ్యులు తమ్మల ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బలమైన లీగల్ ప్రొసీజర్ తో, ప్రోటోకాల్ సిస్టంతో ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉంటూ పేద ప్రజల సమస్యల పరిష్కారమే మా సంస్థ లక్ష్యమని ఆయన అన్నారు. అవినీతి అక్రమాలకు తావులేని సమాజం కోసం తాము చేస్తున్న కార్యక్రమాలలో మేధావులు, విద్యావంతులు, సామాజిక ఉద్యమకారులు భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నూతనంగా నియామకమైన రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు యాసిన్, ప్రధాన కార్యదర్శి మహేందర్ మాట్లాడుతూ తమపై ఎంతో నమ్మకంతో ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. నీతి నిజాయితీగా తమ పదవులను నిర్వర్తిస్తామని వారు స్పష్టం చేశారు. రంగారెడ్డి జిల్లాలో సంస్థలు బలోపేతం చేస్తూ అన్ని మండల కమిటీలను ఏర్పాటు చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బొమ్మిడాల మురళి, గ్రేటర్ హైదరాబాద్ ఉపాధ్యక్షులు అర్జున్ సింగ్, ప్రచార కార్యదర్శి తిరునగరి లావణ్య, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు సిద్ధూ, నాయకులు స్వప్న, సునీత, వనజ మధుసూదన రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మేడారంలో నూతన పోలీసు స్టేషన్ ప్రారంభించిన సీతక్క

ఎస్ ఎస్ తాడ్వాయి,డిసెంబర్31(అక్షరజ్యోతి ప్రతినిధి): తాడ్వాయి మండలం నార్లపూర్ పోలీస్ స్టేషన్ మేడారం కేంద్రంలో నూతన భవనం నిర్మించి రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి నూతన పోలీస్ స్టేషన్ కి నూతన ఎస్ఐ గా విధులు చేపడుతున్న కమలాకర్ కి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అలానే మేడారం కమాండ్ కంట్రోల్ వద్ద మద్దల సమ్మక్క రాజేందర్ రచించిన సమ్మక్క తల్లి నుదుటిన సింధూరం అద్దినట్లు అనే పాట సీడిని ఆవిష్కరించారు . అనంతరం మేడారం సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు . ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ , ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేఖన్ పోలీసు ఉన్నతాధికారులు,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ , ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి ,స్థానిక సర్పంచ్ పిరిల భారతీ వెంకన్న జిల్లా అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పైపులైను మరమ్మతు చేయించిన వార్డు సభ్యులు



మొగుళ్ళపల్లి,డిసెంబర్31(అక్షరజ్యోతి ప్రతినిధి): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం పోతుగల్లు గ్రామంలో 1వ వార్డు మెంబర్ బొల్లెపల్లి రాజ్ కుమార్ మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజ్ మరమ్మత్తు దగ్గర ఉండి చేయించడం జరిగింది. ప్రస్తుతం ఆయన జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) మండల అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. గ్రామ ప్రజల అవసరాన్ని గుర్తించి మరమతు జేయించిన రాజకుమార్ను పలువురు అభినందించారు.

పర్యాటకులకు భూతల స్వర్గధామంగా ములుగు జిల్లా ప్రకృతి అందాలు

- భక్తి - ఆనందం - ఆహ్లాదం తో పాటు చారిత్రాత్మక నేపథ్యం కలిగిన పర్యాటక ప్రదేశాలు.
- పర్యాటకులకు సాదర ఆహ్వానం పలుకుతున్నాం.
- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క





ఏటూరునాగారం,డిసెంబర్31(అక్షర జ్యోతి ప్రతినిధి): ములుగు జిల్లా పర్యాటకులకు భూతల స్వర్గధామంగా ఉందని, సహజ సిద్ధ ప్రకృతి అందాలు, భక్తి - ఆనందం - ఆహ్లాదం తో పాటు చారిత్రాత్మక నేపథ్యం కలిగిన పర్యాటక ప్రదేశాలు నెలవై ఉన్నాయని, ములుగు జిల్లా పర్యాటక అందాలను చూడటానికి వచ్చే పర్యాటకులకు సాదర ఆహ్వానం పలుకుతున్నాం అని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు.బుధవారం తాడ్వాయి మండల కేంద్రంలో ఎకో టూరిజం ఏటూరునాగారం వైల్డ్ లైఫ్ లోని తాడ్వాయి వైల్డ్ లైఫ్ మేనేజ్మెంట్ రేంజ్ , తాడ్వాయి హాట్స్, రెండు సఫారీ వాహనాలను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్, డి.ఎఫ్.ఓ. రాహుల్ కిషన్ జాదవ్ లతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భరేగా తాడ్వాయి హాట్స్ ఆవరణలో ఉన్నటువంటి వివిధ జాతులకు చెందిన వృక్షాల గూర్చి, అరుదైన జాతుల వృక్షాల గురించి వాటి ప్రయోజనాల గురించి పూర్తి వివరాలను మంత్రి సీతక్కకు డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్ వివరించారు. అనంతరం మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పి సధీర్ రామ్ నాథ్ కేకన్, డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్ ,గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి లతో కలిసి సఫారీ వాహనంలో తాడ్వాయి వైల్డ్ లైఫ్ రేంజ్ సుమారు 7 కిలోమీటర్ల మేర పర్యటించారు. ఈ సందర్భరేగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆదేశాల మేరకు ఫారెస్ట్ అధికారుల ఆధ్వర్యంలో ఎకో టూరిజం ఏటూరునాగారం వైల్డ్ లైఫ్ లోని తాడ్వాయి వైల్డ్ లైఫ్ మేనేజ్మెంట్ రేంజ్ లోని తాడ్వాయి హాట్స్ ను ఆధునీకరణంగా సుందరీకరించి ప్రకృతి పర్యాటకులకు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని అన్నారు.తాడ్వాయి వైల్డ్ లైఫ్ మేనేజ్మెంట్ రేంజ్ పరిధిలోని తాడ్వాయి మండల కేంద్రంలో జాతీయ రహదారికి పక్కన 6 హాట్స్ ను, 18 కిలోమీటర్లు మేర సఫారీ చేయడానికి 2 సఫారీ వాహనాలను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ములుగు జిల్లా పేరు చెప్పగానే ఎంతోమంది పర్యాటకులకు ఆనందాన్ని ఆహ్లాదాన్ని భక్తితో పాటు చారిత్రాత్మక నేపథ్యం కలిగిన పర్యాటక ప్రదేశాలు గుర్తుకు వస్తాయని అన్నారు.పర్యాటకులు భక్తులు ములుగు ప్రాంతానికి రావడంతోనే ఆది దేవత ఘట్టమ్మ తల్లిని దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తుందని, ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం ప్రపంచ పర్యాటకులను సైతం ఆకట్టుకుంటుందని, రామప్ప సరస్సు మధ్యగల ద్వీపకల్పం లో నూతనంగా అభివృద్ధి చేయడం జరుగుతుందని త్వరలోనే పర్యాటకులకు అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని స్పష్టం చేశారు. ప్రకృతి సహజ సిద్ధంగా కొండల మధ్య కాకతీయులు నిర్మించిన లక్నవరం సరస్సు ప్రకృతి ప్రేమికులను ఎంతగానో ఆకట్టుకుంటుందని, వచ్చే పర్యాటకులకు మరింత సౌకర్యాలు కల్పించే విధంగా సరస్సు మధ్యలో కాటేజీలను నిర్మించడం జరిగిందని, ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతర , తెలంగాణ కుంభమేళాగా పేరు ప్రఖ్యాతలు గాంచిన శ్రీ మేడారం సమ్మక్క సారలమ్మ జాతరను కూడా ప్రజా ప్రభుత్వం 251 కోట్ల రూపాయలతో ఆలయ అభివృద్ధి చేయడం జరుగుతుందని జనవరి 28వ తేదీ నుంచి 31వ తేదీ వరకు జరిగే జాతరకు భక్తులు విచ్చేసి జాతరను విజయవంతం చేయాలని కోరారు. పసర తాడ్వాయి జాతీయ రహదారి నుంచి మూడు కిలోమీటర్ల దట్టమైన అటవీ ప్రాంతంలో ఇసుక తీన్నెలు కలిగిన బ్లాక్ బెర్రీ ఐలాండ్ ను మరల పునఃప్రారంభించడం జరిగిందని ఇక్కడికి వచ్చే పర్యాటకులకు నైట్ క్యాంప్ విడదీ కేంద్రాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం ఆయుర్వేదమూలికలు కలిగిన ప్రాంతంగా పేరుపొందిందని, తెలంగాణ నయాగరా బొగత వాటర్ ఫాల్స్ చూపరులను ఇట్టే ఆకట్టుకుంటుందని పేర్కొన్నారు.
ములుగు జిల్లా పర్యాటక ప్రదేశాలను వీక్షించడానికి వచ్చే పర్యాటకులకు భక్తులకు ప్రకృతి సహజసిద్ధమైన పర్యాటక ప్రదేశాలు స్వచ్ఛమైన గాలి లభ్యం అవుతుందని, చాలామంది సెలవు దినాలలో సుదూర ప్రాంతాలలో ఉన్నటువంటి పర్యాటక ప్రదేశాలను చూడటానికి వెళుతుంటారని హైదరాబాద్ కేంద్రానికి సుమారు 250 కిలోమీటర్లు, హనుమకొండ కేంద్రానికి 60 కిలోమీటర్ల దూరంలో ఉన్న ములుగు జిల్లాలోని పర్యటక ప్రాంతాలను చూడటానికి విచ్చేయాలని కోరారు. వారందరికీ సాదర ఆహ్వానం పలుకుతున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏటూరు నాగారం వైల్డ్ లైఫ్ మేనేజ్మెంట్ ఎఫ్డిఓ రమేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రి ముందు పడి ఉన్న అనాధ వృద్ధుడు

చలించి సపర్యలు చేసిన ముంజాల బిక్షపతి







ములుగు,డిసెంబర్31(అక్షరజ్యోతి ప్రతినిధి): ములుగు పట్టణంలోని ఏరియా హాస్పిటల్ ముందు పడి ఉన్న వృద్ధున్ని చూసి చెలించిపోయిన ముంజల బిక్షపతి గౌడ్ . అనాధ వృద్ధునికి టిఫిన్ వాటర్ బాటిల్ మానవత దృక్పథంతో అందించిన సామాజిక ఉద్యమకారుడు ముంజల బిక్షపతి గౌడ్ . అనంతరం ఆయన మాట్లాడుతూ అనాధ వృద్ధుడు ఇప్పుడున్న పరిస్థితుల్లో చలి తీవ్రత దృష్ట్యా చనిపోయే ప్రమాదం ఉన్నదని , అనాధ వృద్ధుడిని ప్రభుత్వం ఆదుకోవాలని , ముంజల బిక్షపతి గౌడ్ అన్నారు . అనాధ వృద్ధుడిని ఎన్జీవో సంఘాలు , స్వచ్ఛంద సంస్థలు ఆదుకోవాలని ముంజాల అన్నారు
ఆ వృద్ధుడికి ఎవరు లేనట్లు ఉన్నది ,
ఒక అనాధ వృద్ధుడు చలి తీవ్రత దృష్ట్యా వృద్ధుడిని రాజకీయ ప్రజాప్రతినిధులు రాజకీయ నాయకులు కూడా ఆదుకోవాలి అని ముంజల అన్నారు.

అర్హులకు సదరం సర్టిఫికెట్ అందించాలి

- సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్
- వివిధ జిల్లాల అదనపు కలెక్టర్లు, అధికారులతో సమీక్ష సమావేశం
- హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్



రాజన్న సిరిసిల్ల,డిసెంబర్ 31(అక్షరజ్యోతి ప్రతినిధి):రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో క్రమం తప్పకుండా సదరం శిబిరాలు నిర్వహించాలని, అర్హులకు సదరం సర్టిఫికెట్లు అందించాలని సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ ఆదేశించారు. సదరం శిబిరాల నిర్వహణ, యూడీఐడీ తదితర అంశాలపై అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లు, డీఆర్డీఓలు, అధికారులతో సెర్ప్ సీఈవో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించగా, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు.ఈ సందర్భరేగా జిల్లాల వారీగా సదరం శిబిరాల నిర్వహణ, పెండింగ్ అప్లికేషన్ల వివరాల పై ఆరా తీశారు.సెర్ప్ సీఈవో మాట్లాడారు. సదరం శిబిరాలు క్రమం తప్పకుండా నిర్వహించాలని, దరఖాస్తుదారులకు సమాచారం చేరవేయాలని, వారు ఆబ్సెంట్ కాకుండా చూసుకోవాలని సూచించారు. వైకల్య నిర్ధారణ పరీక్షలు నిర్వహించే కేంద్రాల్లో వసతులు కల్పించాలని సూచించారు. భవనాలు, ఫర్నిచర్, ఇతర సౌకర్యాల కోసం నిధులు ప్రభుత్వం మంజూరు చేస్తున్నదని, అధికారులు ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. వైకల్య నిర్ధారణ పరీక్షల కోసం అవసరమైన వైద్యులను నియమించు కోవాలని తెలిపారు. స్లాట్ బుక్ చేసుకున్న వారికి వెంటవెంటనే నిర్ధారణ శిబిరాలు నిర్వహించాలని ఆదేశించారు. యూడీఐడీ కార్డుల జారీ, ఇతర అంశాలపై వివరించారు.జిల్లాలో అన్ని ఏర్పాట్లు చేస్తాం,ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా వైకల్య నిర్ధారణ పరీక్ష కేంద్రంలో అన్ని వసతులు కల్పిస్తామని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. అప్లికేషన్లు పెండింగ్ లో లేకుండా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు డీఆర్డీఓ శ్రీనివాస్, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రవీణ్, డీపీఎం వంగ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పరిధిలో చైనా మంజా పూర్తిగా నిషేధం.. జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే

- నిబంధనలకు విరుద్ధంగా చైనా మంజ విక్రయించినా వినియోగించినా చట్టరీత్యా చర్యలు తప్పవు



రాజన్న సిరిసిల్ల,డిసెంబర్31(అక్షరజ్యోతి ప్రతినిధి):జిల్లా పరిధిలో ప్రభుత్వం నిషేధించిన చైనా మంజా నైలాన్ సింథటిక్ దారాలు విక్రయం,వినియోగం పూర్తిగా నిషేధించబడిందని బుధవారం రోజు మీడియా సమావేశం లో జిల్లా ఎస్పీ తెలిపారు.నిషేధాన్ని ఉల్లంఘిస్తూ చైనా మంజాను విక్రయించినా, వినియోగించినా సంబంధిత వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈసందర్భరేగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సమీపిస్తున్న తరుణంలో యువత గాలిపటాలను ఎగరవేయడానికి సిద్ధమవుతున్న వేళ, కొందరు వ్యాపారులు నిబంధనలకు విరుద్ధంగా చైనా మంజాను విక్రయాలపై ఆకస్మిక తనిఖీలు చేపట్టడం జరుగుతుందని నైలాన్, సింథటిక్ దారాలతో తయారైన ఈ చైనా మంజా మనుషులకు, వాహనదారులకు తీవ్ర ప్రమాదం కలిగించడంతో పాటు ఎగిరే పక్షులకు ప్రాణాంతకంగా మారుతున్నదని, అలాగే పర్యావరణానికి కూడా తీవ్రమైన నష్టం కలిగిస్తున్నదని పేర్కొన్నారు.ఈ ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని జాతీయ హరిత ట్రిబ్యునల్ ఆదేశాల మేరకు జిల్లాలో చైనా మంజా విక్రయాలు, వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు.జిల్లాలో చైనా మంజా విక్రయాలు జరగకుండా చర్యలు తీసుకొని ఆకస్మిక తనిఖీలు చేపట్టడం జరుగుతుదన్నారు. ప్రజలు కూడా బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ,చైనా మంజా వినియోగాన్ని పూర్తిగా నివారించి, ఎవరికీ
హాని కలగని సాధారణ కాటన్ దారంతో గాలిపటాలను ఎగురవేయాలని జిల్లా ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.అలాగే ఎవరైనా చైనా మంజాను విక్రయిస్తున్నా,
వినియోగిస్తున్నా డయల్ 100 నంబర్కు ఫోన్ చేసి సమాచారం అందించాలని ఆయన కోరారు.

వేములవాడ భూ నిర్వాసితులకు మార్కెట్ ధర ఇవ్వాలి...ఢిల్లీలో కేంద్ర మంత్రికి వినతి

- ఎకరం రూ. 5 కోట్లు ఉంటే రూ. 34 లక్షలు ఇస్తారా..కొండ దేవయ్య ధ్వజం
- పదేళ్లుగా గెజిట్ బ్లాక్.. రైతులకు అందని పరిహారం – కేంద్ర మంత్రి హామీ
- వేములవాడ రైల్వే భూ నిర్వాసితుల పోరు..
- న్యాయం చేయాలని ముఖ్యమంత్రికి, విప్ ఆది శ్రీనివాస్‌కు విజ్ఞప్తి



వేములవాడ,డిసెంబర్31(అక్షరజ్యోతి ప్రతినిధి):దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయ పరిసరాల్లో రైల్వే లైన్, రైల్వే స్టేషన్ మరియు బస్టాండ్ నిర్మాణం కోసం భూములు కోల్పోతున్న రైతులకు ప్రస్తుత మార్కెట్ ధర ప్రకారం నష్టపరిహారం చెల్లించి న్యాయం చేయాలని బుధవారం రోజు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష?య్య మరియు మున్నూరు కాపు పటేల్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొండ దేవయ్య డిమాండ్ చేశారు. ఢిల్లీలో పార్లమెంట్ సమావేశాల సందర్భంగా కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష?వ్‌ను కలిసి ఈ మేరకు వినతి పత్రం అందజేశారు. వేములవాడ మున్సిపల్ పట్టణ కేంద్రం పరిధిలో ఇంటి నిర్మాణాలకు అనువైన అత్యంత విలువైన భూములను రైల్వే కోసం సేకరిస్తున్నారని, ప్రస్తుతం ఇక్కడ గంట భూమి విలువ 10 లక్షల నుండి 20 లక్షల రూపాయల వరకు ఉండగా, ఎకరం ధర 4 కోట్ల నుండి 5 కోట్ల రూపాయల వరకు పలుకుతోందని వారు మంత్రికి వివరించారు. అయితే, పదేళ్ల క్రితం మండల ఆఫీసు, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో గెజిట్ ద్వారా ఈ భూములను బ్లాక్ చేయడం వల్ల రైతులు తమ అవసరాలకు భూమిని అమ్ముకోలేక, కొనుగోలు చేయలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో పోలీస్ అధికారులను ముందు పెట్టి సర్వేలు నిర్వహించారని, కానీ నష్టపరిహారం విషయంలో రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని వారు పేర్కొన్నారు. మూడు సంవత్సరాల క్రితం రాజన్న ఆలయానికి దూరంగా ఉన్న భూములకు కేవలం ఎకరానికి 34 లక్షల రూపాయల చొప్పున 60 శాతం మందికి మాత్రమే పరిహారం ఇచ్చారని, మిగిలిన భూములకు మార్కెట్ ధర ప్రకారం చెల్లింపులు చేయలేదని కేంద్ర మంత్రి ద ృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన రైల్వే మంత్రి అశ్విని వైష?వ్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి రైతులకు ఖచ్చితంగా న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఈ సమస్యపై తక్షణమే స్పందించాలని కొండ దేవయ్య పటేల్ కోరారు. ఒకవేళ ప్రభుత్వం సరైన పరిహారం ఇవ్వలేని పక్షంలో, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఉన్న బ్లాక్ గెజిట్ నుండి తమ భూములను తొలగించి, అమ్ముకోవడానికి వీలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరియు రైల్వే అధికారులు సమన్వయంతో వ్యవహరించి భూములు కోల్పోతున్న రైతులకు తగిన న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.

ఐ బొమ్మ రవి కస్టడీ రిపోర్ట్‌లో కీలక అంశాలు



హైదరాబాద్, డిసెంబర్ 31: ఐబొమ్మ రవి కస్టడీ రిపోర్టును పోలీసులు బుధవారం కోర్టుకు సమర్పించారు. అందులో కీలక అంశాలు వెలుగులోకి వచ్చాయి. రెండు రకాలుగా సినిమా ప్రింట్‌ను రవి కొనుగోలు చేశారు. నార్మల్ ప్రింట్‌కు 100 డాలర్లు, హెచ్‌డీ ప్రింట్‌కు 200 డాలర్లు చెల్లించాడు. అతడికి సంబంధించిన ఏడు ఖాతాలను పోలీసులు గుర్తించారు. వాటిలో రూ.13.40 కోట్ల నగదు ఉన్నట్లు పోలీసులు కనుగొన్నారు. బెట్టింగ్ యాడ్‌ల ద్వారా రూ.1.78 కోట్లు కూడబెట్టినట్లు గుర్తించారు. ఇక ఐబొమ్మ రవి సోదరి చంద్రికకు రూ. 90 లక్షల నగదు పంపినట్లు పోలీసులు అతడి ద్వారా తెలుసుకున్నారుఅయితే ఈ నగదు లావాదేవీలన్నీ ఐబొమ్మ రవి డాలర్ల రూపంలోనే చేసినట్లు గుర్తించారు. ఇక రాకేష్ అనే వ్యక్తి ద్వారా ట్రెడ్ మార్క్ లైసెన్స్, బెట్టింగ్, పైరసీ ద్వారా వచ్చిన నగదుతో రవి జల్సాలు చేసినట్లు పోలీసులు కనుగొన్నారు. హైదరాబాద్ కూకట్‌పల్లిలోనే రవి ఆఫీస్ నడిపినట్లు కస్టడీ రిపోర్టులో పోలీసులు స్పష్టం చేశారు. దాదాపు 12 రోజుల కస్టడీ అనంతరం మంగళవారం అతడిని జైలుకు పోలీసులు తరలించారు. ఈ కస్టడీలో ఐ బొమ్మ రవి కీలక అంశాలు వెల్లడించారు. వాటిని తమ కస్టడీ రిపోర్టులో పొందుపరిచిన అంశాలను కోర్టుకు పోలీసులు అందజేశారు. ఈ మొత్తంలో దాదాపు రూ. 10 కోట్లు విలాసవంతంగా గడపడానికి ఖర్చు చేశాడు. హైఫై పబ్‌లు, ఫైవ్ స్టార్ హోటళ్లలోనే బస చేయడం ద్వారా లగ్జరీ లైఫ్ ఎంజాయి చేసినట్లు పోలీసుల విచారణలో వెల్లడించారు. ప్రస్తుతం రవి అకౌంట్‌లో రూ. 3 కోట్ల నగదును పోలీసులు ఫ్రీజ్ చేసిన సంగతి తెలిసిందే.

యూరియా పంపిణీపై కీలక నిర్ణయం



హైదరాబాద్ : గత వానాకాలం సీజన్‌లో యూరియా కోసం రైతులు ఎన్ని ఇబ్బందులు పడ్డారో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. యూరి యా కోసం రైతులు... గంటల తరబడి కిలోమీటర్ల మేర క్యూలో నిల్చుని... పడిగాపులు కాశారు. దీనిపై విపక్షాల నుంచే కాక ప్రజల నుంచి కూడా పెద్ద ఎత్తున వ్యతిరేకత వచ్చింది. దీంతో యాసంగి సీజన్ యూరియా పంపిణీ కోసం రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. యూరియా కొరతతో వర్షాకాలంలో ఇబ్బందులు పడిన రైతుల అనుభవాలను దృష్టిలో ఉంచుకున్న ప్రభుత్వం... ఈ యాసంగి సీజన్‌లో ఎరువుల పంపిణీ సజావుగా జరిగేలా ప్రత్యేక చర్యలు చేపట్టింది.ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో యాసంగి సాగు ప్రారంభమైంది. తెలంగాణ వ్యాప్తంగా అన్నదాతలు... 3.95 లక్షల ఎకరాల్లో వరి, 5.45 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న సాగు ప్రారంభించారు. ఈ క్రమంలో తొలి విడత యూరియా పంపిణీ కోసం ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో యూరియా సరఫరాకు సంబంధించి రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. ఎకరాకు మూడు బస్తాల యూరియా సరఫరా చేయాలని వ్యవసాయశాఖ నిర్ణయించింది. రబీ సీజన్ కోసం కేంద్రం కేటాయించిన 20.10 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులలో 10.40 లక్షల మెట్రిక్ టన్నులు యూరియానే ఉంది.ఈ క్రమంలో యూరియా పంపిణీలో పారదర్శకత పెంచడానికి... అలానే అక్రమాలకు చెక్ పెట్టడం కోసం... ప్రతి రైతుకు ఎకరాకు మూడు బస్తాల చొప్పున యూరియా అందేలా 'ఫెర్టిలైజర్ యాప్'ను వ్యవసాయశాఖ ప్రవేశపెట్టింది. దీని కోసం పైలెట్ ప్రాజెక్ట్‌గా ముందుగా ఐదు జిల్లాల్లో యాప్ ద్వారా యూరియా పంపిణీ ప్రారంభించారు. నల్లగొండ, ఆదిలాబాద్, పెద్దపల్లి, జనగామా, మహబూబ్‌నగర్ జిల్లాల్లో 82,059 మంది రైతులు ఈ యాప్ ద్వారా 2,01,789 యూరియా బస్తాలను కొనుగోలు చేశారు.మిగతా జిల్లాల్లో కూడా యాప్ బుకింగ్ ద్వారా యూరియా పంపిణీ చేయాలని భావించినా... రైతుల నుంచి డిమాండ్ ఎక్కువగా ఉండటంతో, వారి అవసరాలకు అనుగుణంగా పట్టా పాస్‌పుస్తకం ఆధారంగా రేషన్ పద్ధతిలో సరఫరా చేయాలని నిర్ణయించారు. వరితో పాటు మొక్కజొన్న, ఇతర పంటలకు కూడా పంట విస్తీర్ణానికి తగినట్లుగా యూరియా సరఫరా చేయనున్నారు.మంత్రి తుమ్మల ఆదేశాల మేరకు, అన్ని జిల్లాల్లో కలెక్టర్ల పర్యవేక్షణలో యూరియా చేసింది. గత వానాకాలంలో మాదిరి ఈ సంవత్సరం యూరియా కొరత ఏర్పడకుండా, ఈసారి సరఫరాను మెరుగుపరచడానికి అధికారులు ముందు నుంచే రేషన్ పద్ధతిని అమలు చేస్తున్నారు. యూరియా కోసం రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అందరికీ సరిపడా యూరియా అందుబాటులో ఉంటుందని అధికారులు భరోసా ఇస్తున్నారు.యాప్ ద్వారా పంపిణీ చేయడం వల్ల మధ్యవర్తుల ప్రమేయం తగ్గి, రైతులకు నేరుగా ఎరువులు అందుతాయని ఆశిస్తున్నారు. ఈ కొత్త విధానం వల్ల ఎరువుల పంపిణీలో పారదర్శకత పెరుగుతుందని, రైతులు ఇబ్బందులు పడకుండా పంటలు సాగు చేసుకునే అవకాశం ఉంటుందని భావిస్తున్నారు.

యూట్యూబర్ అన్వేష్‌పై పంజాగుట్ట, ఖమ్మం పీఎస్‌ల్లో కేసులు నమోదు



హైదరాబాద్ : యూట్యూబర్ అన్వేష్‌పై హైదరాబాద్ లోని పంజాగుట్ట, ఖమ్మం అర్బన్ పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదయ్యాయి. నటుడు శివాజీ చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ దేవతలు, మహిళలను కించపరిచేలా మాట్లాడాడని అన్వేష్‌పై ఫిర్యాదులు అందడంతో రెండు కేసులు నమోదు చేశారు.దేవీ దేవతలను యూట్యూబర్ అన్వేష్ దూషించాడని సినీ నటి, బీజేపీ నాయకురాలు కరాటే కళ్యాణి పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేశారు. కల్యాణి ఫిర్యాదుపై బీఎన్ఎస్ 352, 73, 299, ఐటీ యాక్ట్ 67 కింద కేసు నమోదు చేసుకున్నారు. దీనిపై త్వరలోనే అన్వేష్‌కు పంజాగుట్ట పోలీసులు నోటీసులు జారీ చేయనున్నారు.ఇదిలా ఉంటే యూట్యూబర్ అన్వేష్‌పై ఖమ్మం జిల్లా దానవాయిగూడెం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఖమ్మం అర్బన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. యూట్యూబర్ అన్వేష్ చేసిన వ్యాఖ్యలు సామాజిక భావోద్వేగాలను దెబ్బతీసేలా ఉన్నాయని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో ఆ ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు సేకరించిన అనంతరం తదుపరి చర్యలు తీసుకుంటామని ఖమ్మం అర్బన్ పోలీసులు వెల్లడించారు.

పోలీసు కుటుంబాల సంక్షేమానికి కృషి



సూర్యాపేట టౌన్, డిసెంబర్ 31 : పోలీస్ సిబ్బంది, వారి కుటుంబాల సంక్షేమానికి పోలీసు శాఖ కృషి చేస్తుందని సూర్యాపేట జిల్లా ఎస్పీ కె.నర్సింహ తెలిపారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఇటివల నాగారం పోలీస్ స్టేషన్‌లో పని చేస్తూ రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందిన కానిస్టేబుల్ కమలాకర్ కుటుంబానికి పోలీసు చేయూత పథకం ద్వారా రూ.2 లక్షల చెక్కు అందజేసి మాట్లాడారు. చేయూత పథకం నిర్వహణకు జిల్లా పోలీసు సిబ్బంది ప్రతి నెల తమ జీతం నుండి విరాళం అందిస్తూ పోలీసు కుటుంబాలకు అండగా నిలుస్తునందుకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు రవీందర్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, డీఎస్పీలు ప్రసన్నకుమార్, శ్రీనివాస్ రెడ్డి, నరసింహ చారి, ఏఓ మంజు భార్గవి, పోలీసు సంక్షేమ సంఘం అధ్యక్షుడు రామచందర్ గౌడ్, ఆర్ ఎస్ఐ సాయిరాం పాల్గొన్నారు.

దుర్గం చెరువు కబ్జా చేసి మట్టితో నింపి.. ఖాళీ స్థలంతో నెలకు రూ. లక్షల్లో సంపాదన!



హైదరాబాద్: ఐటీ కారిడార్‌లోని మాధాపూర్ పరిసరాల్లో ఎంతో అందంగా కొండల మధ్య ఉండే దుర్గం చెరువును ఆక్రమణదారుల చెర నుంచి విడిపించేందుకు హైడ్రా భారీ ఆపరేషన్ చేపట్టింది. ఇనార్బిట్ మాల్ వైపు ఉన్న చెరువు భూముల్లో సుమారు 5 ఎకరాల మేర జరిగిన కబ్జాలను మంగళవారం అధికారులు తొలగించారు. ఈ భూమిని మట్టితో నింపి.. వాహనాల పార్కింగ్ స్థలంగా మార్చి నెలకు దాదాపు 50 లక్షల రూపాయల వరకు అద్దెలు వసూలు చేస్తున్న అక్రమ దందాకు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ చెక్ పెట్టారు.క్రమంగా కుంచించుకుపోయిన చెరువు చారిత్రక ఆధారాల ప్రకారం గోల్కొండ కోటలో నివసించే రాజవంశీయులకు ఈ దుర్గం చెరువు నుంచే తాగునీరు సరఫరా అయ్యేది. ఒకప్పుడు 160 ఎకరాల విస్తీర్ణంలో కళకళలాడిన ఈ చెరువు.. ప్రస్తుతం కేవలం 116 ఎకరాలకే పరిమితమైంది. ఎన్ఆర్ఎస్సీ అందించిన ఉపగ్రహ చిత్రాల ప్రకారం.. 1976 నుండి ఇప్పటివరకు వివిధ దశల్లో ఈ చెరువు ఆక్రమణకు గురైంది. 1976 నాటికే 29 ఎకరాలు కబ్జా అవ్వగా.. 1995 తర్వాత మరో 10 ఎకరాలు, గత కొన్నేళ్లలో మరో 5 ఎకరాలు కబ్జాదారుల పాలైంది. ప్రస్తుతం కేవలం ఒక దిశలో తప్ప మిగిలిన మూడు వైపులా అక్రమ నిర్మాణాలు వెలిశాయి.పార్కింగ్ దందా, ఆక్రమణల తీరు దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో మట్టిని ఏకంగా 10 నుంచి 15 మీటర్ల ఎత్తు వరకు పోసి చెరువును పూడ్చివేశారు. ఇలా ఆక్రమించిన స్థలాన్ని ఒక ప్రజాప్రతినిధి తనదిగా చెప్పుకుంటూ.. అక్కడ స్కూల్ బస్సులు, ఐటీ కంపెనీల వాహనాల పార్కింగ్ కోసం అద్దెకు ఇచ్చారు. ఎటువంటి భూ రికార్డులు లేకుండానే ఏటా చెరువు భూమిని ఆక్రమిస్తూ తన సొంత భూమి విస్తీర్ణాన్ని పెంచుకుంటూ పోయారు. ఈ ఆక్రమణల వల్ల చెరువు చుట్టూ నిర్మించాల్సిన వాకింగ్ ట్రాక్ పనులు కూడా నిలిచిపోయాయి.హైడ్రా అధి కారులు ప్రస్తుతానికి అక్కడ పార్కింగ్ చేసిన వాహనాలను ఖాళీ చేయించి.. ఆ స్థలానికి ఫెన్సింగ్ వేశారు. త్వరలోనే చెరువులో నింపిన మట్టిని పూర్తిగా తొలగించి.. నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచేందుకు చర్యలు తీసుకోనున్నారు. హెచ్ఎండీఏ, సర్వే ఆఫ్ ఇండియా, రెవెన్యూ రికార్డులను పరిశీలించి చెరువు అసలు సరిహద్దులను ఖరారు చేసే పనిలో అధికారులు నిమగ్నమ య్యారు. ప్రభుత్వ భూములను, చెరువులను కాపాడటమే తమ ప్రాధాన్యతని.. ఎంతటి వారైనా వదిలిపెట్టే ప్రసక్తి లేదని హైడ్రా హెచ్చరించింది.

పొంకనాల రేవంత్‌రెడ్డి రైతులను అరిగోస పెడుతుండు



త్రిపురారం : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ మాజీ ఎమె ల్యే నోముల భగత్ విమర్శలు గుప్పించారు. రైతులకు ఎరువులు అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన విమర్శించారు. యూరియా కోసం రైతులు పడుతున్న కష్టాలు వర?నాతీతమని అన్నారు. నాగార్జున సాగర్ నియోజకవర్గంలోని త్రిపురారం మండలంలో పార్టీ స్థానిక నేతలతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డిపై మండిపడ్డారు. పొంకనాల రేవంత్‌రెడ్డి యాప్ పేరుతో రైతులను అరిగోస పెడుతున్నడని ఆవేదన వ్యక్తంచేశారు. ఆ యాప్ వాడటం తెల్వక రైతులు ఇబ్బందులు పడుతున్నరని చెప్పారు. యాప్‌లో ఎకరాకు మూడు బస్తాల యూరియాకు బదులు ఒక బస్తా మాత్రమే ఫీడ్ చేసుకునేలా సెట్ చేశారని ఆరోపించారు. పోనీ ఒక బస్తా అయినా తీసుకుందామని, యాప్‌లో ఫీడ్ చేయించుకుని ఎరువుల దుకాణానికి వెళ్తే.. అక్కడ స్టాక్ లేదని చెబుతున్నారని విమర్శిం చారు.యాప్‌లో స్టాక్ చూపిస్తున్నదని, స్టోర్‌కు మాత్రం యూరియా రాలేదని ఎరువుల దుకాణదార్లు జవాబిస్తున్నారని భగత్ చెప్పారు. ఈ చేతగాని రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపల్లే రైతులకు ఈ ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. ఇప్పటికైనా రేవంత్ సర్కారు యాప్‌లను తీసేసి రైతులకు మునుపటిలాగే నేరుగా యూరియా ఇవ్వాలని డిమాండ్ చేశారు.

అనుమతి లేని ఇసుక రవాణా చేస్తే కేసులు నమోదు చేస్తాం

- పినపాక తాసిల్దార్ గోపాలకృష్ణ



భద్రాద్రి కొత్తగూడెం,డిసెంబర్31 (అక్షరజ్యోతి ప్రతినిధి):ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ఇందిరమ్మ ఇళ్ళకు కాకుండా ఇతర వ్యాపార మార్గాలకు ఇసుక రవాణా చేస్తున్నట్లుగా ఫిర్యాదులు వస్తున్నాయని ఇసుక అక్రమ రవాణా, అనుమతి లేని రవాణా చేస్తే కేసును నమోదు చేస్తామని పినపాక తాసిల్దార్ గోపాలక ృష? హెచ్చరించారు. బుధవారం ఆయన పినపాక తహసిల్దార్ కార్యాలయంలో మాట్లాడుతూ రహదారులు, బ్రిడ్జిలు, ఇతర కాంట్రాక్ట్ పనులకు సైతం ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారని సమాచారం తన దగ్గర ఉందన్నారు. ఇకపై ప్రతిరోజూ ఇసుక రవాణా పై ప్రత్యేక ద ృష్టి పెడతామని , త్వరలో వాగుల సమీపంలో సీసీ కెమెరాలు సైతం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. నిరంతరం సిబ్బంది పర్యవేక్షణ చేస్తుంటారని ఈ సందర్భంగా తాసిల్దార్ తెలియజేశారు. ఇసుక రావా నాకు సహకరించిన వ్యక్తులపై, వాహనాలపై కేసులు తప్పవని , కేసులు అయిన తీరు మారకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా తాసిల్దార్ హెచ్చరించారు.

రోహిత్, కోహ్లీ ఫ్యాన్స్‌కు షాకింగ్ న్యూస్



దేశవాళీ క్రికెట్ అభిమానులకు ఒక నిరాశ కలిగించే వార్త. విజయ్ హజారే ట్రోఫీ 2025లో తమ తమ రాష్ట్ర జట్ల తరపున ఆడుతున్న టీమిండియా స్టార్ ఆటగాళ్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ 4వ రౌండ్ మ్యాచ్‌లకు దూరం కానున్నారు. ఢిల్లీ తరపున కోహ్లీ, ముంబై తరపున రోహిత్ ఈ టోర్నీలో సందడి చేసినప్పటికీ, ఇప్పుడు వారు మైదానంలో కనిపించకపోవడానికి గల కారణాలను ఓసారి చూద్దాం..స్టార్ల సందడితో వెలిగిపోయిన విజయ్ హజారే.చాలా కాలం తర్వాత విరాట్ కోహ్లీ (ఢిల్లీ), రోహిత్ శర్మ (ముంబై) దేశవాళీ వన్డే టోర్నీ అయిన విజయ్ హజారే ట్రోఫీలో బరిలోకి దిగి అందరినీ ఆశ్చర్యపరిచారు. విరాట్ కోహ్లీ వరుసగా రెండు ఇన్నింగ్స్‌లలో అద్భుతమైన ఫామ్‌ను కనబరిచి 131, 77 పరుగులు చేయగా, రోహిత్ శర్మ కూడా తనదైన శైలిలో మెరుపులు మెరిపించారు. వీరిద్దరి రాకతో స్టేడియాలు అభిమానులతో నిండిపోయాయి. 4వ రౌండ్‌కు ఎందుకు దూరం? నేడు జరగనున్న 4వ రౌండ్ మ్యాచ్‌ల్లో విరాట్, రోహిత్ ఆడటం లేదు. దీనికి ప్రధానంగా వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్ కారణమని తెలుస్తోంది.న్యూజిలాండ్ సిరీస్ సన్నాహాలు జనవరి 11, 2026 నుంచి న్యూజిలాండ్‌తో కీలకమైన మూడు వన్డేల సిరీస్ ప్రారంభం కానుంది. ఈ అంతర్జాతీయ మ్యాచ్‌ల కోసం సిద్ధమవ్వడానికి, తగినంత విశ్రాంతి తీసుకోవడానికి వారు ఈ నిర్ణయం తీసుకున్నారు. సుదీర్ఘ అంతర్జాతీయ షెడ్యూల్ తర్వాత దేశవాళీ క్రికెట్ ఆడిన వీరు, న్యూజిలాండ్ సిరీస్ ప్రారంభానికి ముందు తమ కుటుంబాలతో గడపడానికి, శారీరక దృఢత్వంపై దృష్టి సారించడానికి కొద్దిరోజుల విరామం తీసుకున్నట్లు బీసీసీఐ వర్గాల సమాచారం.సీనియర్ ఆటగాళ్లు ఐపీఎల్, ఐసీసీ ఈవెంట్లకు ముందు గాయాల బారిన పడకుండా చూడటం బీసీసీఐకి అత్యంత ముఖ్యం. అందుకే, ఇప్పటికే ఫామ్‌లోకి వచ్చిన రోహిత్, కోహ్లీలు దేశవాళీ టోర్నీలో అన్ని మ్యాచ్‌లు ఆడాల్సిన అవసరం లేదని మేనేజ్‌మెంట్ భావిస్తోంది. అయితే, నాకౌట్ మ్యాచ్‌ల సమయానికి వారు తిరిగి జట్టుతో చేరే అవకాశం లేకపోలేదు. ఢిల్లీ, ముంబై జట్లు ప్రస్తుతం గ్రూప్ టేబుల్‌లో మంచి స్థానాల్లోనే ఉన్నాయి. కోహ్లీ స్థానంలో ఢిల్లీకి రిషబ్ పంత్ నాయకత్వం వహిస్తుండగా, రోహిత్ గైర్హాజరీలో ముంబై బ్యాటింగ్ భారాన్ని సర్ఫరాజ్ ఖాన్, అంగ్రిష్ రఘువంశీ వంటి యువ ఆటగాళ్లు మోయనున్నారు.

ఈ 3 రకాల బ్యాంకు అకౌంట్లు జనవరి 1 నుంచి క్లోజ్



భారతీయ రిజర్వ్ బ్యాంక్ బ్యాంకింగ్ నిబంధనల లో ఒక పెద్ద మార్పు చేసింది. ఇది సామాన్యుల జేబులు, పొదుపులను ప్రత్యక్షంగా ప్రభావితం చేస్తుంది. జనవరి 1 నుండి అమల్లోకి వచ్చే కొత్త నిబంధనల ప్రకారం, మీ బ్యాంక్ ఖాతాను ఎక్కువ కాలం ఉపయోగించకపోతే దానిని మూసివేయవచ్చు. మోసాన్ని నిరోధించడానికి, బ్యాంకింగ్ వ్యవస్థను మెరుగుపర్చేందుకు ఆర్బీఐ 3 నిర్దిష్ట రకాల ఖాతాలపై కఠినమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయించింది. నిలిచిపోయే ఖాతాలలో నిష్క్రియాత్మకం, డోర్‌మ్యాట్, జీరో బ్యాలెన్స్.జనవరి 1 నుంచి అమల్లోకి కొత్త నిబంధనలు:చాలా కాలంగా పనిచేయని ఖాతాలను గుర్తించాలని ఆర్‌బిఐ అన్ని బ్యాంకుల ను ఆదేశించింది. బ్యాంకింగ్ వ్యవస్థ నుండి 'అనవసరమైన' ఖాతాలను తొలగించడం, సైబర్ మోసా ల ప్రమాదాన్ని తగ్గించడం ఈ కొత్త నిబం ధనల ప్రధాన లక్ష్యం. మీరు మీ ఖాతాలో చాలా కాలంగా టువంటి లావాదేవీలు చేయకపోతే జనవరి 1 నుండి మీ ఖాతా ప్రమాదంలో పడవచ్చు.హైదరాబాద్‌లో ఎంతంటే..ఏ 3 రకాల ఖాతాలు మూసివేస్తారు?రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాల ప్రకారం, ఈ కింది మూడు రకాల ఖాతాలపై చర్యలు తీసుకుంటారు.ఈ బైక్‌కు ఫుల్ ట్యాంక్ చేస్తే 800 కి.మీ..ఉత్తమమైన 5 బైక్‌లు ఇవేయాక్టివ్‌గా లేని అకౌంట్: గత 12 నెలలుగా ఒక ఖాతాలో ఎటువంటి ఆర్థిక లావాదేవీ (డిపాజిట్ లేదా ఉపసంహరణ) జరగకపోతే, దానిని 'ఇన్‌యాక్టివ్'గా పరిగణిస్తారు. డోర్మాంట్ ఖాతా: ఖాతాలో వరుసగా 2 సంవత్సరాలు లావాదేవీ జరగకపోతే, అది 'డోర్మాట్' కేటగిరీలోకి వెళుతుంది. అటువంటి ఖాతాలు సైబర్ నేరస్థులకు మృదువైన లక్ష్యాలు, అందువల్ల వాటిని మూసివేయడానికి లేదా స్తంభింపజేయడానికి ఒక ఆదేశం ఉంది.జీరో బ్యాలెన్స్ ఖాతా: ఎక్కువ కాలం పాటు 0 బ్యాలెన్స్ కలిగి ఉండి ఎటువంటి కార్యకలాపాలు లేని ఖాతాలు మనీలాండరింగ్ కోసం ఉపయోగించే అవకాశం ఉంది. అందుకే అటువంటి 'జీరో బ్యాలెన్స్' ఖాతాలు కూడా మూసివేస్తారు.ఖాతాను యాక్టివ్‌గా ఉంచేందుకు ఏం చేయాలి?మీ ఖాతా ఈ వర్గాలలో దేనికైనా వస్తే, భయపడాల్సిన అవసరం లేదు. ఖాతాను తిరిగి యాక్టివ్ చేయడానికి, మీరు వెంటనే బ్యాంకును సందర్శించి ప్రక్రియను కొత్తగా పూర్తి చేయాలి. దీనితో పాటు, మీరు ఒక చిన్న లావాదేవీ చేయడం ద్వారా ఖాతాను 'యాక్టివ్' స్థితికి తీసుకురావచ్చు.

న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్ జట్టులోకి షమీ రీఎంట్రీ



టీమిండియా సీనియర్ పేసర్ మహ్మద్ షమీ.. చాలాకాలంగా జట్టులో అందుబాటులో లేడు. చివరిసారిగా ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో కనిపించాడు. మార్చి 9న న్యూజిలాండ్‌తో టీమిండియాకు జరిగిన ఫైనల్ మ్యాచులో బౌలింగ్ చేశాడు. అనంతరం ఫిట్‌నెస్ సమస్యల కారణంగా తుది జట్టుకు షమీ దూరమైన విషయం తెలిసిందే. అప్పటి నుంచి ఏ టోర్నీలో.. ఏ ఇతర ఫార్మాట్‌లోనూ అతడిని సెలక్టర్లు ఎంపిక చేయలేదు. అయితే దేశవాళీల్లో మాత్రం రాణిస్తున్నాడు.టీ20 ప్రపంచ కప్ 2026కి ముందు టీమిండియా.. న్యూజిలాండ్‌తో మూడు వన్డేల సిరీస్ ఆడనుంది. ఇది జనవరి 11 నుంచి స్వదేశంలోనే ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌కు షమీని సెలక్టర్లు ఎంపిక చేసే అవకాశముందని సమాచారం. ఇప్పటి వరకు ఈ విషయంపై ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. 'మహ్మద్ షమీ ఎంపిక గురించి చర్చ నడుస్తుంది. అతడి నైపుణ్యం మీద ఎలాంటి అనుమానమూ లేదు. కానీ అతడి ఫిట్‌నెస్ గురించే ఆందోళన అంతా. న్యూజిలాండ్ వన్డే సిరీస్‌కు ఒకవేళ అతడు ఎంపికైనా ఆశ్చర్యపోవాల్సిన పని లేదు. అలాగే వన్డే ప్రపంచ కప్ 2027లో కూడా అతడు ఆడే అవకాశాలు లేకపోలేదు' అని బీసీసీఐ వర్గాలు అంటున్నాయి.కెరీర్ ఇలా.వన్డే ప్రపంచ కప్ 2023లో మహ్మద్ షమీ అత్యధిక వికెట్లు తీసుకున్న బౌలర్‌గా నిలిచిన విషయం తెలిసిందే. ఆస్ట్రేలియాతో వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్ 2023 ఫైనల్ తర్వాత అతడు టెస్టు మ్యాచులు కూడా ఆడటం లేదు. అలాగే షమీ టీ20ల్లో చివరిసారిగా ఫిబ్రవరిలో ముంబై వేదికగా ఇంగ్లండ్‌తో జరిగిన మ్యాచులో కనిపించాడు. బీసీసీఐ ఇటీవల ప్రకటించిన టీ20 ప్రపంచ కప్ 2026 జట్టులోనూ షమీ చోటు దక్కించుకోలేకపోయాడుప్రస్తుతం జరగుతున్న దేశవాళీ టోర్నీ విజయ్ హజారే ట్రోఫీలో షమీ రాణిస్తున్నాడు. ఇప్పటి వరకు అతడు మూడు మ్యాచుల్లో 6 వికెట్లు పడగొట్టాడు. ఇటీవలే ముగిసిన సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలోనూ బెంగాల్ తరఫున ఆడుతూ.. ఏడు మ్యాచుల్లో 16 వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌కు జస్‌ప్రీత్ బుమ్రాకు విశ్రాంతి ఇవ్వనున్నారనే వార్తలు వస్తున్న నేపథ్యంలో మహ్మద్ షమీని ఎంపిక చేసే అవకాశముందని సమాచారం.

ప్రపంచంలో అత్యధిక బంగారు గనులున్న టాప్ 5 దేశాలేంటో తెలుసా?



బంగారం ధరలు ఆకాశాన్నంటుతున్న నేపథ్యంలో, 2024లో అత్యధిక బంగారం ఉత్పత్తి చేస్తున్న దేశాలపై ఈ కథనం వెలుగునిస్తుంది. చైనా 370 మెట్రిక్ టన్నులతో అగ్రస్థానంలో ఉండగా, రష్యా, ఆస్ట్రేలియా, కెనడా, అమెరికా తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. ప్రపంచ డిమాండ్‌ను తీర్చడంలో ఈ దేశాల పాత్ర, వాటి బంగారం నిల్వల ప్రాముఖ్యతను వివరిస్తుంది.కొంతకాలంగా బంగారం ధరలు ఉసెన్ బోల్ట్ కంటే వేగంగా పరిగెడుతున్నాయి. ఈ ఏడాది ధరలు ఆల్‌టైమ్ రికార్డు స్థాయికి చేరుకున్నాయి. యుద్ధాలు, ఆర్థిక స్థిరత్వాన్ని దెబ్బతీసే సమయంలో దేశాలు తమ బంగారు నిల్వలపై ఆధారపడటంతో ముఖ్యంగా ఆర్థిక అల్లకల్లోల పరిస్థితుల మధ్య, బంగారం సంపద, స్థిరత్వానికి శాశ్వత చిహ్నంగా ఉంది. మరి అంత ప్రాధాన్యత, భారీ ధర కలిగిన బంగారం ఎక్కువ ఏ దేశంలో ఉత్పత్తి అవుతుంది? ఏ దేశంలో భారీగా గనులు ఉన్నాయో ఇప్పుడు తెలుసుకునే ప్రయత్నం చేద్దాం..

కొంతకాలంగా బంగారం ధరలు ఉసెన్ బోల్ట్ కంటే వేగంగా పరిగెడుతున్నాయి. ఈ ఏడాది ధరలు ఆల్‌టైమ్ రికార్డు స్థాయికి చేరుకున్నాయి. యుద్ధాలు, ఆర్థిక స్థిరత్వాన్ని దెబ్బతీసే సమయంలో దేశాలు తమ బంగారు నిల్వలపై ఆధారపడటంతో ముఖ్యంగా ఆర్థిక అల్లకల్లోల పరిస్థితుల మధ్య, బంగారం సంపద, స్థిరత్వానికి శాశ్వత చిహ్నంగా ఉంది. మరి అంత ప్రాధాన్యత, భారీ ధర కలిగిన బంగారం ఎక్కువ ఏ దేశంలో ఉత్పత్తి అవుతుంది? ఏ దేశంలో భారీగా గనులు ఉన్నాయో ఇప్పుడు తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.చైనా.. 2024లో 370 మెట్రిక్ టన్నుల బంగారం ఉత్పత్తితో చైనా ఈ జాబితాలో మొదటి స్థానంలో ఉంది. ఇది షాన్‌డాంగ్, హెనాన్, ఇన్నర్ మంగోలియాలో విస్తరించి ఉంది. కఠినమైన పర్యావరణ కారణంగా కొన్ని చిన్న గనులు మూతపడ్డాయి. ఆభరణాలు, ఫ్యాషన్, పెరుగుతున్న అధునాతన సాంకేతిక అవసరాలు, బంగారు నిల్వలు స్వదేశంలో ఆకాశాన్ని తాకే డిమాండ్ పరిష్కారాన్ని కొనసాగిస్తూ స్థిరమైన వృద్ధికి సహాయపడతాయి. అంతేకాకుండా ముడి బంగారాన్ని శుద్ధి వాటిని భారీగా ఎగుమతి కూడా చేస్తోంది చైనా. కఠినమైన అడ్డంకులు ఉన్నప్పటికీ, ఈ స్మార్ట్ కన్సాలిడేషన్ చైనాను ముందు వరుసలో ఉంచుతుంది.చైనా.. 2024లో 370 మెట్రిక్ టన్నుల బంగారం ఉత్పత్తితో చైనా ఈ జాబితాలో మొదటి స్థానంలో ఉంది. ఇది షాన్‌డాంగ్, హెనాన్, ఇన్నర్ మంగోలియాలో విస్తరించి ఉంది. కఠినమైన పర్యావరణ కారణంగా కొన్ని చిన్న గనులు మూతపడ్డాయి. ఆభరణాలు, ఫ్యాషన్, పెరుగుతున్న అధునాతన సాంకేతిక అవసరాలు, బంగారు నిల్వలు స్వదేశంలో ఆకాశాన్ని తాకే డిమాండ్ పరిష్కారాన్ని కొనసాగిస్తూ స్థిరమైన వృద్ధికి సహాయపడతాయి. అంతేకాకుండా ముడి బంగారాన్ని శుద్ధి వాటిని భారీగా ఎగుమతి కూడా చేస్తోంది చైనా. కఠినమైన అడ్డంకులు ఉన్నప్పటికీ, ఈ స్మార్ట్ కన్సాలిడేషన్ చైనాను ముందు వరుసలో ఉంచుతుంది.రష్యా.. 2024లో రష్యా దాదాపు 310 మెట్రిక్ టన్నుల బంగారాన్ని తవ్వింది. ప్రధానంగా సైబీరియా వంటి ప్రాంతాల నుండి ఒలింపియాడా వంటి దిగ్గజాల నుండి వచ్చింది. రష్యా-ఉక్రెయిన్ సంక్షోభం కొనసాగుతున్నప్పటికీ ఉత్పత్తి ఆగలేదు. ప్రభుత్వ మద్దతుగల సంస్థలు పాశ్చాత్యేతర కొనుగోలుదారులు, దేశీయ వినియోగానికి ఆధారపడతాయి.రష్యా.. 2024లో రష్యా దాదాపు 310 మెట్రిక్ టన్నుల బంగారాన్ని తవ్వింది. ప్రధానంగా సైబీరియా వంటి ప్రాంతాల నుండి ఒలింపియాడా వంటి దిగ్గజాల నుండి వచ్చింది. రష్యా-ఉక్రెయిన్ సంక్షోభం కొనసాగుతున్నప్పటికీ ఉత్పత్తి ఆగలేదు. ప్రభుత్వ మద్దతుగల సంస్థలు పాశ్చాత్యేతర కొనుగోలుదారులు, దేశీయ వినియోగానికి ఆధారపడతాయి.అమెరికా.. అమెరికా 170 మెట్రిక్ టన్నులు తవ్వింది. నెవాడా గనిలో గరిష్ట వాటాను దాదాపు 75 శాతం తీసుకుంది. అంతేకాకుండా అలాస్కా రాష్ట్రాలలో తవ్విన మొత్తం బంగారు లోహానికి కూడా అలాస్కా వాటాలు తోడయ్యాయి. పెద్ద సంస్థలు దీర్ఘకాలిక గనులను నడుపుతూ శుద్ధి, ఎగుమతులకు సహాయపడతాయి. అమెరికా.. అమెరికా 170 మెట్రిక్ టన్నులు తవ్వింది. నెవాడా గనిలో గరిష్ట వాటాను దాదాపు 75 శాతం తీసుకుంది. అంతేకాకుండా అలాస్కా రాష్ట్రాలలో తవ్విన మొత్తం బంగారు లోహానికి కూడా అలాస్కా వాటాలు తోడయ్యాయి. పెద్ద సంస్థలు దీర్ఘకాలిక గనులను నడుపుతూ శుద్ధి, ఎగుమతులకు సహాయపడతాయి.

దీప్తి శర్మ ప్రపంచ రికార్డు తొలి బౌలర్‌గా



టీమిండియా మహిళల స్టార్ ఆల్‌రౌండర్ దీప్తి శర్మ.. సరికొత్త రికార్డు సృష్టించింది. టీ20 చరిత్రలో 152 వికెట్లు తీసి అత్యధిక వికెట్లు పడగొట్టిన తొలి బౌలర్‌గా ప్రపంచ రికార్డు నెలకొల్పింది. మంగళవారం శ్రీలంక జట్టులో ఐదో టీ20లో దీ ఈ ఫీట్ అందుకుంది. ఈ క్రమంలో ఆస్ట్రేలియాకు చెందిన మేగాన్ షుట్ రికార్డును ఆమె అధిగమించింది.శ్రీలంకతో జరిగిన ఐదో టీ20లో దీప్తి శర్మ నిలాక్షిక సిల్వాను ఎల్బీడబ్ల్యూ చేసింది. దీంతో ఆమె కెరీర్ 152వ టీ20 వికెట్ తన ఖాతాలో వేసుకుంది. దీనితో ఇప్పటివరకు ఆస్ట్రేలియా పేసర్ మేగాన్ షుట్ (151 వికెట్లు) పేరిట ఉన్న రికార్డును దీప్తి బద్దలు కొట్టింది. ఈ ఫార్మాట్‌లో అత్యధిక వికెట్లు తీసిన మొదటి ముగ్గురు ఆటగాళ్ల జాబితాలో దీప్తి (152) మొదటి స్థానంలో ఉండగా, మేగాన్ షుట్ (151) రెండో స్థానంలో, పాకిస్థాన్‌కు చెందిన నిదా దార్ (144) మూడో స్థానంలో ఉన్నారు.అన్ని ఫార్మాట్‌లలో మేటి.దీప్తి శర్మ టీ20ల్లోనే కాకుండా.. టెస్ట్, వన్డేల్లోనూ అద్భుతమైన రికార్డులు నెలకొల్పింది. వన్డేల్లో 162 వికెట్లు, టెస్టుల్లో 20 వికెట్లు తీసుకుంది. ఈ ఏడాది జరిగిన మహిళల వన్డే ప్రపంచ కప్ 2025లో 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్'గా నిలిచిన విషయం తెలిసిందే. తాజాగా టీ20ల్లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ల జాబితాలో అగ్రస్థానానికి చేరుకుంది.మ్యాచ్ విషయానికొస్తే.శ్రీలంక మహిళల క్రికెట్ జట్టుతో టీమిండియా ఐదు టీ20ల సిరీస్‌లో తలపడిన విషయం తెలిసిందే. అన్నింట్లోనూ గెలిచి 5-0తో శ్రీలంకను భారత్ క్లీన్ స్వీప్ చేసింది. మన అమ్మాయిలు ఆది నుంచి ఆధిపత్యం ప్రదర్శిస్తూ వచ్చింది. ఫలితం.. అన్ని మ్యాచుల్లోనూ విజయం. వన్డే ప్రపంచ కప్ 2025 నుంచి అజేయంగా నిలుస్తూ వస్తున్న టీమిండియా.. శ్రీలంకతో సిరీస్‌ను దక్కించుకుంది.

ప్రపంచంలో నాలుగో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిన భారత్



4.18 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థతో జపాన్‌ను భారత్ వెనక్కి నెట్టి ప్రపంచంలో నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని ప్రభుత్వం పేర్కొంది. 2030 నాటికి జర్మనీని అధిగమించి మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించే దిశగా కూడా ఇది పయనిస్తోంది. స్థిరంగా బలమైన వృద్ధి గణాంకాలతో భారత్ ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థ కూడా. 2025-26 రెండవ త్రైమాసికంలో భారతదేశ వాస్తవ %+ణ్ణ% 8.2 శాతం పెరిగింది, ఇది మొదటి త్రైమాసికంలో 7.8 శాతం, గత ఆర్థిక సంవత్సరం నాల్గవ త్రైమాసికంలో 7.4 శాతంగా ఉంది.2025 నాటికి సంస్కరణలను వివరిస్తూ ప్రభుత్వం విడుదల చేసిన విడుదల ప్రకారం.. 4.18 ట్రిలియన్ డాలర్ల %+ణ్ణ%తో, భారతదేశం జపాన్‌ను అధిగమించి ప్రపంచంలో నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది. రాబోయే 2.5 నుండి 3 సంవత్సరాలలో జర్మనీని కూడా దాటేసి మూడవ స్థానానికి చేరుకునే అవకాశం ఉంది. 2030 నాటికి జీడీపీ 7.3 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంటుందని అంచనా.

66 ఏళ్ల వయసులో నాగార్జున ఫిట్‌నెస్ సీక్రెట్ ఇదే



టాలీవుడ్ మన్మథుడు అంటే ఠక్కున గుర్తొచ్చే పేరు నాగార్జున అక్కినేని. ప్రస్తుతం ఆయన వయసు 66 ఏళ్లు. కానీ ఇప్పటికీ పాతికేళ్ల కుర్రాడిలా కనిపిస్తూ తన ఫిట్‌నెస్ తో కుర్ర హీరోలకు సైతం గట్టిపోటీనిస్తుంటారు. నాగ్ ఫిట్‌నెస్, డైట్ సీక్రెట్స్ కోసం అటు సెలబ్రెటీస్, ఇటు యూత్ తెగ సెర్చ్ చేస్తుంటారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో తన ఫిట్‌నెస్ సీక్రెట్ రివీల్ చేశారు నాగ్.అక్కినేని నాగార్జున క్రేజ్ గురించి చెప్పక్కర్లేదు. దశాబ్దాలుగా సినీరంగంలో అత్యధిక ఫాలోయింగ్ సంపాదించుకున్న హీరో. గ్రీకువీరుడు, మన్మథుడు, కింగ్ అంటూ అమ్మాయిల హృదయాల్లో స్థానం సొంతం చేసుకున్నారు. ఇప్పటికీ బ్యాక్ టూ బ్యాక్ సినిమాలతో ప్రేక్షకులను అలరిస్తున్నారు. అక్కినేని నాగార్జున క్రేజ్ గురించి చెప్పక్కర్లేదు. దశాబ్దాలుగా సినీరంగంలో అత్యధిక ఫాలోయింగ్ సంపాదించుకున్న హీరో. గ్రీకువీరుడు, మన్మథుడు, కింగ్ అంటూ అమ్మాయిల హృదయాల్లో స్థానం సొంతం చేసుకున్నారు. ఇప్పటికీ బ్యాక్ టూ బ్యాక్ సినిమాలతో ప్రేక్షకులను అలరిస్తున్నారు.ప్రస్తుతం నాగ్ వయసు 66 సంవత్సరాలు. ఇప్పటికీ ఏమాత్రం తగ్గని అందంతోపాటు.. ఫిట్‌నెస్ విషయంలోనూ కుర్ర హీరోలకు పోటీనిస్తుంటారు. తాజాగా ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తన ఫిట్‌నెస్ సీక్రెట్ పంచుకున్నారు. తాను ఎప్పుడూ కడుపు మాడ్చుకుని డైటింగ్ చేయలేదని అన్నారు. ప్రస్తుతం నాగ్ వయసు 66 సంవత్సరాలు. ఇప్పటికీ ఏమాత్రం తగ్గని అందంతోపాటు.. ఫిట్‌నెస్ విషయంలోనూ కుర్ర హీరోలకు పోటీనిస్తుంటారు. తాజాగా ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తన ఫిట్‌నెస్ సీక్రెట్ పంచుకున్నారు. తాను ఎప్పుడూ కడుపు మాడ్చుకుని డైటింగ్ చేయలేదని అన్నారు.అలాగే ఎప్పుడూ జిమ్ చేయకుండా ఉండలేదట. దాదాపు 45 సంవత్సరాలుగా జిమ్ చేస్తున్నానని.. ఏరోజు దానిని మిస్ చేయలేదని తెలిపారు. ఆరోగ్యం బాలేక.. వెళ్లలేని పరిస్థితుల్లో ఉంటే తప్ప జిమ్ చేయకుండా ఉంటానని అన్నారు. అలాగే ప్రతి విషయాన్ని పాజిటివ్ గా తీసుకుంటానని చెప్పుకొచ్చారు. అలాగే ఎప్పుడూ జిమ్ చేయకుండా ఉండలేదట. దాదాపు 45 సంవత్సరాలుగా జిమ్ చేస్తున్నానని.. ఏరోజు దానిని మిస్ చేయలేదని తెలిపారు. ఆరోగ్యం బాలేక.. వెళ్లలేని పరిస్థితుల్లో ఉంటే తప్ప జిమ్ చేయకుండా ఉంటానని అన్నారు. అలాగే ప్రతి విషయాన్ని పాజిటివ్ గా తీసుకుంటానని చెప్పుకొచ్చారు.ప్రతి విషయానికి నిరుత్సాహపడనని అన్నారు. 2025 ఏడాది తాను చాలా సంతోషంగా ఉన్నానని.. అటు కెరీర్, ఇటు పర్సనల్ లైఫ్ చాలా ఆనందంగా ఉందని తెలిపారు. అటు అఖిల్ వివాహం.. నాగ చైతన్య, శోభిత పెళ్లి ఏడాది గడిచిందని తెలిపారు. ప్రతి విషయానికి నిరుత్సాహపడనని అన్నారు. 2025 ఏడాది తాను చాలా సంతోషంగా ఉన్నానని.. అటు కెరీర్, ఇటు పర్సనల్ లైఫ్ చాలా ఆనందంగా ఉందని తెలిపారు. అటు అఖిల్ వివాహం.. నాగ చైతన్య, శోభిత పెళ్లి ఏడాది గడిచిందని తెలిపారు.ఆ రెండు జంటలను చూస్తుంటే తనకు ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఇన్నాళ్లు హీరోగా నటించిన నాగ్.. ఇప్పుడు పాత్ర నచ్చితే విలన్ రూల్స్ సైతం చేస్తున్నారు. ఇటీవలే కుబేర, కూలీ చిత్రాలతో ఆకట్టుకున్నారు. ప్రస్తుతం తన 100వ సినిమా పనుల్లో బిజీగా ఉన్నారు. ఆ రెండు జంటలను చూస్తుంటే తనకు ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఇన్నాళ్లు హీరోగా నటించిన నాగ్.. ఇప్పుడు పాత్ర నచ్చితే విలన్ రూల్స్ సైతం చేస్తున్నారు. ఇటీవలే కుబేర, కూలీ చిత్రాలతో ఆకట్టుకున్నారు. ప్రస్తుతం తన 100వ సినిమా పనుల్లో బిజీగా ఉన్నారు.

ఏంటి బాసూ సంగ అదిరిపోద్దీ సంక్రాంతీ డ్యాన్స్ ఇరగదీసిన చిరు, వెంకీ



మెగాస్టార్ చిరంజీవి, విక్టరీ వెంకటేశ్ ఒకే ఫ్రేములో కనిపిస్తే ఆ వైబ్ ఎలా ఉంటుందో చెప్పక్కర్లేదు. తెలుగు అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్న తరుణం ఇది. వెంకీ, చిరు ఇద్దరు కలిసి సినిమా చేయాలని చాలా కాలంగా ఫ్యాన్స్ కోరుకుంటున్న సంగతి తెలిసిందే. ఇన్నాళ్లు ఆ కల నిజం కాబోతుంది. చిరు నటిస్తున్న మన శంకరవరప్రసాద్ గారు సినిమాలో వెంకీ అతిథి పాత్రలో కనిపించనున్నారు. మెగాస్టార్ చిరంజీవి ప్రధాన పాత్రలో సక్సెస్ ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి తెరకెక్కిస్తున్న సినిమా ఇది. ఇప్పటికే ఈ మూవీపై మంచి అంచనాలు ఉన్నాయి. అలాగే ఇదివరకు విడుదలైన మీసాల పిల్ల సాంగ్ సైతం విపరీతంగా ఆకట్టుకుంది. ఈ ఒక్క పాటతో సినిమాపై మరింత క్యూరియాసిటీ పెంచేశాడు డైరెక్టర్ అనిల్. ఇప్పుడు ఈ సినిమా నుంచి మెగా విక్టరీ మాస్ సాంగ్ రిలీజ్ చేశారుచిరు, వెంకీ కాంబోలో రూపొందించిన మాస్ సాంగ్ ఇది. తాజాగా విడుదలైన ఈ పాటలో చిరంజీవి, వెంకటేశ్ ఇద్దరూ స్టైలిష్ పబ్ సెట్టింగ్ లో గ్రాండ్ ఎంట్రీ ఇస్తూ మాస్ స్టెప్పులు అదరగొట్టారు. ఇద్దరూ కలిసి ఫుల్ ఎనర్జిటిక్ స్టెప్పులతో డ్యాన్స్ చేస్తూ స్క్రీన్ షేక్ చేశారు. అలాగే తమ అభిమానులను విజువల్ ట్రీట్ అందించారు. మొదటిసారి బాసు, వెంకీ కలిసి కనిపించడంతో విడుదలైన కాసేపట్లోనే ఈ సాంగ్ సోషల్ మీడియా ట్రెండింగ్ లోకి వెళ్లిపోయింది.ఈ సినిమాకు భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తుండగా.. ఈ పాటను కాసర్ల శ్యామ్ రాశారు. ఏంటి బాసూ సంగతీ.. అదిరిపోద్దీ సంక్రాంతీ.., ఏంటి వెంకీ సంగతీ.. ఇరగతీద్దాం సంక్రాంతీ..' అంటూ సాగే పదాలు పండగ వాతావరణాన్ని తీసుకువచ్చాయి. అలాగే చిరు, వెంకీ స్టెప్పులు, మ్యూజిక్, లిరిక్స్ ఆకట్టుకుంటున్నాయి. ఇందులో చిరు జోడిగా నయనతార నటిస్తుండగా.. షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్స్‌పై నిర్మిస్తున్నారు. వచ్చే ఏడాది జనవరి 12న ఈ సినిమాను రిలీజ్ చేయనున్నారు.

చురకత్తిలాంటి చూపుతో కవ్విస్తున్న క్రేజీ బ్యూటీ కామాక్షి లేటెస్ట్ పిక్స్



కామాక్షి భాస్కర్ల.. ఈ ముద్దుగుమ్మ పేరు ఇప్పుడు టాలీవుడ్ లో గట్టిగా వినిపిస్తుంది. ఈ చిన్నది తన అందం, అభినయంతో అవకాశాలు అందుకుంటూ దూసుకుపోతుంది. చైనాలో ఎంబీబీఎస్ చదివి, అపోలో హాస్పిటల్‌లో కొంతకాలం డాక్టర్‌గా చేసింది ఆమె, తర్వాత సినిమా రంగంలోకి అడుగుపెట్టింది.కామాక్షి తన నటనా జీవితాన్ని 2019లో ప్రియురాలు అనే సినిమాతో మొదలు పెట్టింది. అయితే, ఆమెకు నిజమైన గుర్తింపు 2021లో విడుదలైన మా ఊరి పొలిమేర చిత్రంతో వచ్చింది. ఈ హారర్-థ్రిల్లర్ చిత్రంలో ఆమె నటన ప్రేక్షకులను ఆకట్టుకుంది.ఈ సినిమాలో ఛాలెంజింగ్ రోల్ లో కనిపించి ఆకట్టుకుంది. పొలిమేర 2లో లక్ష్మీ పాత్రలో నటించి మరింత ప్రశంసలు అందుకుంది. ఈ చిత్రంలో ఆమె నటనకు గానూ 2024లో న్యూ ఢిల్లీలో జరిగిన 14వ దాదా సాహెబ్ ఫాల్కే ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఉత్తమ నటి అవార్డును గెలుచుకుంది.ఈ సినిమాలో ఛాలెంజింగ్ రోల్ లో కనిపించి ఆకట్టుకుంది. పొలిమేర 2లో లక్ష్మీ పాత్రలో నటించి మరింత ప్రశంసలు అందుకుంది. ఈ చిత్రంలో ఆమె నటనకు గానూ 2024లో న్యూ ఢిల్లీలో జరిగిన 14వ దాదా సాహెబ్ ఫాల్కే ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఉత్తమ నటి అవార్డును గెలుచుకుంది.ఇటీవలే 12 ఎ రైల్వే కాలనీ అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సినిమా ప్రేక్షకులను అంతగా ఆకట్టుకోలేకపోయింది. యావరేజ్ టాక్ ను సొంతం చేసుకుంది. కానీ కామాక్షి నటనకు మంచి మార్కులు పడ్డాయి. ఇటీవలే 12 ఎ రైల్వే కాలనీ అనే సినిమాతో ప్రేక్షకుల ముదుకు వచ్చింది. ఈ సినిమా ప్రేక్షకులను అంతగా ఆకట్టుకోలేకపోయింది. యావరేజ్ టాక్ ను సొంతం చేసుకుంది. కానీ కామాక్షి నటనకు మంచి మార్కులు పడ్డాయి. సినిమాలతోనే కాదు సోషల్ మీడియాలోనూ చాలా బిజీగా ఉంటుంది ఈ వయ్యారి భామ. రెగ్యులర్ గా క్రేజీ ఫోటోలను పంచుకుంటూ అభిమానులను అలరిస్తుంది. ఈ బ్యూటీకి సోషల్ మీడియాలో మంచి క్రేజ్ ఉంది. సినిమాలతోనే కాదు సోషల్ మీడియాలోనూ చాలా బిజీగా ఉంటుంది ఈ వయ్యారి భామ. రెగ్యులర్ గా క్రేజీ ఫోటోలను పంచుకుంటూ అభిమానులను అలరిస్తుంది. ఈ బ్యూటీకి సోషల్ మీడియాలో మంచి క్రేజ్ ఉంది.

అతను పెళ్లి చేసుకోవడం నాకు నచ్చలేదు



కేరక్టర్ ఆర్టిస్ట్ గా నటిస్తూ ప్రేక్షకులను అలరిస్తున్న వారిలో సుధా ఒకరు. ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో నటించి మెప్పించారు సుధా. అమ్మ పాత్రలకు సుధా పెట్టింది పేరు. ఎన్నో సినిమాల్లో వైవిధ్యమైన పాత్రలు పోషించారు సుధా. హీరో, హీరోయిన్ అమ్మ పాత్ర అంటే టక్కున గుర్తొచ్చే పేరు సుధా. ఇప్పటికీ గ్యాప్ లేకుండా సినిమాలు చేస్తూ దూకుపోతున్నారు సుధా. కాగా గతంలో ఆమె చేసిన కామెంట్స్ ఇపుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. వృత్తిపరమైన సవాళ్లను, అనుభవాలను పాసింగ్ క్లౌడ్స్ అని అన్నారు, వాటిని జీవిత పాఠాలుగా స్వీకరించి ధైర్యంగా ముందుకు సాగుతున్నానని తెలిపారు సుధా. ఎదుటివారి ఈర్ష్య వల్ల వారికే నష్టం జరుగుతుందని ఆమె అభిప్రాయపడ్డారు.సుధా ఇండస్ట్రీలో తన స్నేహితుల గురించి మాట్లాడుతూ.. బెంగళూరు పద్మ, చంద్రమోహన్, జలంధర వంటి వారితో తనకున్న సన్నిహిత బంధం ఉంది అని అన్నారు. పని చేసే ప్రదేశంలో తోటి కళాకారులనే తన కుటుంబంగా భావిస్తానని, వారి ఆరోగ్యం, శ్రేయస్సు గురించి ఆలోచిస్తానని చెప్పారు. తన తల్లి తనకు ఇచ్చిన గొప్ప జీవిత పాఠాన్ని గుర్తుచేసుకుంటూ, డబ్బు కంటే మనుషులను సంపాదించుకోవడమే నిజమైన సంపదని అన్నారు సుధా. బంధుత్వాలు రక్త సంబంధాలకే పరిమితం కాదని, ఆపదలో ఆదుకునేవారే నిజమైన బంధువులని తన తల్లి మాటలను గుర్తుచేసుకున్నారు.అదేవిధంగా దివంగత నటుడు ఉదయ్ కిరణ్‌ను దత్తత తీసుకోవాలన్న తన కోరిక వెనుక ఉన్న కారణాలను సుధా వివరించారు. తల్లిని కోల్పోయి, తండ్రికి దూరమై, వైవాహిక జీవితంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఉదయ్ కిరణ్ ఒంటరితనం ఆమెను కదిలించిందని అన్నారు. అనాథగా, ఒక రకంగా సముద్రం నడిమధ్యలో ఉన్నట్లు అనిపించిన ఉదయ్ కిరణ్‌ను చూసినప్పుడు దేవుడు తనకిచ్చిన బిడ్డగా అనిపించిందని ఆమె అన్నారు. 45 సంవత్సరాలు దాటిన తర్వాత దత్తత తీసుకోవచ్చన్న నిబంధనల ప్రకారం, న్యాయపరంగా అన్ని పత్రాలను సిద్ధం చేసి, కోర్టు ఆర్డర్ కోసం ఎదురుచూస్తున్న సమయంలో ఉదయ్ కిరణ్ తనను దూరం చేసుకున్నాడని సుధా ఆవేదన వ్యక్తం చేశారు. తన ఫోన్, తన కుమార్తె ఫోన్, అలాగే తన హెయిర్ స్టైలిస్ట్ ఫోన్ కూడా ఎత్తడం మానేశాడని తెలిపారు. ఉదయ్ కిరణ్ పెళ్లి గురించి తనకు తెలియదని, ఆ పెళ్లికి తాను వెళ్లలేదని సుధా చెప్పారు, ఆ అమ్మాయి అతడికి సరిపోకపోవచ్చని అనిపించిందని అన్నారు. ఉదయ్ కిరణ్ బ్రతికి ఉంటే తనకు ఒక బలమైన తోడు ఉండేదని, అతని అకాల మరణం తనను తీవ్రంగా కలచివేసిందని ఆమె అన్నారు. చలపతిరావు గారు, తాను ఉన్న షూటింగ్‌లో ఉదయ్ కిరణ్ తన కాళ్లపై పడి ఏడ్చాడని, ఆ సంఘటనను ఎప్పటికీ మర్చిపోలేనని సుధా కన్నీళ్లతో గుర్తుచేసుకున్నారు.

చీరకట్టులో చిలకమ్మా వయ్యారాలతో కవ్విస్తున్న రెజీనా కాసాండ్రా



రెజీనా కాసాండ్రా.. సుధీర్ బాబు నటించిన శివ మనస్సులో శృతి అనే సినిమాతో టాలీవుడ్ ప్రేక్షకులను పలకరించింది అందాల ముద్దుగుమ్మ రెజీనా కాసాండ్రా .. తొలి సినిమాతోనే తన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఆతర్వాత బ్యాక్ టు బ్యాక్ ఆఫర్స్ అందుకుంది . రెజీనా కాసాండ్రా.. సుధీర్ బాబు నటించిన శివ మనస్సులో శృతి అనే సినిమాతో టాలీవుడ్ ప్రేక్షకులను పలకరించింది అందాల ముద్దుగుమ్మ రెజీనా కాసాండ్రా.. తొలి సినిమాతోనే తన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఆతర్వాత బ్యాక్ టు బ్యాక్ ఆఫర్స్ అందుకుంది. రెజీనా కాసాండ్రా.. సుధీర్ బాబు నటించిన శివ మనస్సులో శృతి అనే సినిమాతో టాలీవుడ్ ప్రేక్షకులను పలకరించింది అందాల ముద్దుగుమ్మ రెజీనా కాసాండ్రా.. తొలి సినిమాతోనే తన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఆతర్వాత బ్యాక్ టు బ్యాక్ ఆఫర్స్ అందుకుంది. ఇక తెలుగులో వరుసగా సినిమాలు చేసి మెప్పించింది రెజీనా అయినా కూడా ఆశించిన స్థాయిలో గుర్తింపు మాత్రం తెచ్చుకోలేకపోయింది ఈ అమ్మడు. స్టార్ హీరోల సినిమాల్లో కనిపించినప్పటికీ లాభం లేకుండా పోయింది. ఇక తెలుగులో వరుసగా సినిమాలు చేసి మెప్పించింది రెజీనా అయినా కూడా ఆశించిన స్థాయిలో గుర్తింపు మాత్రం తెచ్చుకోలేకపోయింది ఈ అమ్మడు. స్టార్ హీరోల సినిమాల్లో కనిపించినప్పటికీ లాభం లేకుండా పోయింది. తెలుగుతో పటు తమిళ్ లోనూ సినిమాలు చేస్తుంది ఈ అందాల భామ. తెలుగులో ఈ అమ్మడు 14 సినిమాల్లో నటించి మెప్పించింది. హీరోయిన్ గానే కాదు స్పెషల్ సాంగ్స్ లోనూ కనిపించి అదరగొట్టింది. మెగాస్టార్ చిరంజీవి సినిమాలో స్పెషల్ సాంగ్ చేసి అదరగొట్టింది. తెలుగుతో పటు తమిళ్ లోనూ సినిమాలు చేస్తుంది ఈ అందాల భామ. తెలుగులో ఈ అమ్మడు 14 సినిమాల్లో నటించి మెప్పించింది. హీరోయిన్ గానే కాదు స్పెషల్ సాంగ్స్ లోనూ కనిపించి అదరగొట్టింది. మెగాస్టార్ చిరంజీవి సినిమాలో స్పెషల్ సాంగ్ చేసి అదరగొట్టింది. చిరంజీవి, దుమ్మురేపింది రెజీనా కాసాండ్రా. హిందీలోనూ ఈ అమ్మడు అదృష్టాన్ని పరీక్షిచిరంజీవి, దుమ్మురేపిందించుకుంది, కేసరి చాప్టర్ 2, జాట్ సినిమాలో కనిపించింది ఈ వయ్యారి భామ. సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. రెగ్యులర్ గా ఫోటోలు షేర్ చేస్తూ ఆకట్టుకుంటుంది. దాంతో ఈ బ్యూటీ ఫోటోలకు కుర్రకారు ఫిదా అవుతున్నారు. కొంటె కామెంట్స్ తో రెచ్చిపోతున్నారు.

కొత్త సినిమా మొదలు పెట్టిన స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ



తన ప్రత్యేకమైన కథా ఎంపికలు, శక్తివంతమైన నటనతో ప్రేక్షకుల హృదయాలను గెలుచుకున్న స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ, తన ఆరో చిత్రానికి సిద్ధమవుతున్నారు. తాజాగా ఈ చిత్రాన్ని అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా విడుదలైన అద్భుతమైన పోస్టర్ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. సిద్ధు జొన్నలగడ్డ, సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ కలయికలో వస్తున్న మూడో చిత్రమిది. గతంలో వీరి కలయికలో వచ్చిన డీజే టిల్లు, టిల్లు స్క్వేర్ సినిమాలు భారీ విజయం సాధించాయి. ఇప్పుడు వారు హ్యాట్రిక్ కోసం సన్నద్ధమవుతున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారుతన ప్రత్యేకమైన కథన శైలితో గుర్తింపు పొంది, తెలుగు చిత్ర సీమలో ప్రతిభగల యువ దర్శకులలో ఒకరిగా పేరుగాంచిన స్వరూప్ ఆర్ఎస్‌జే.. ఈ ప్రతిష్టాత్మక చిత్రం యొక్క కథ, కథనం మరియు దర్శకత్వ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అద్భుతమైన ప్రపంచాన్ని తెరపై ఆవిష్కరించనున్నారు.అదంగా లేదు అన్న హీరోయిన్‌తో హిట్ కొట్టిన వంశీ..ఈ సినిమాలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారుతన ప్రత్యేకమైన కథన శైలితో గుర్తింపు పొంది, తెలుగు చిత్ర సీమలో ప్రతిభగల యువ దర్శకులలో ఒకరిగా పేరుగాంచిన సమయంలో వినోదాత్మకమైన అవతారంలో చూడబోతున్నాము. నిరంతరం తనను తాను కొత్తగా ఆవిష్కరించుకోవడంలో పేరుగాంచిన సిద్ధు జొన్నలగడ్డ, నటుడిగా తనను సవాలు చేసే కథలను ఎంచుకోవడంలో మరియు ప్రేక్షకులను మరింత లోతుగా ఆకట్టుకోవడంలో తన నిబద్ధతను మరోసారి చాటుకున్నారు. కేవలం ప్రకటనతోనే ఈ సినిమాపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. మరిన్ని వివరాలను త్వరలో వెల్లడించనున్నారు.